

PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక



ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 14 | గురువారం 16, ఏప్రిల్ 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari


### బంగ్లా పౌరుల

# పడవ మునక

## 250 మంది గల్లంతు..ముమ్మర గాలింపు



ఢాకా, (ప్రజా సీమ) ఏప్రిల్ 15 : అండమాన్ తీర సముద్రంలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. రోహింగ్యా శరణార్థులు, బంగ్లాదేశ్ పౌరులతో వెళ్తోన్న ఓ పడవ మునిగిపోయింది. ఘటనలో దాదాపు 250 మంది గల్లంతయ్యారు. వారి కోసం సముద్రంలో ముమ్మరంగా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. గల్లంతైన వారిలో చిన్నారులు కూడా ఉన్నారు. ఈ ప్రమాదంపై ఐక్యరాజ్యసమితి శరణార్థుల హైకమిషనర్, ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్ సంయుక్త ప్రకటన విడుదల చేసింది. ఈ పడవ దక్షిణ బంగ్లాదేశ్ లో టేక్నాఫ్ ప్రాంతం నుంచి బయల్దేరినట్లు ఈ ప్రకటనలో ఐరాస అధికారులు పేర్కొన్నారు. మలేసియా

2లో

### నేటి నుంచి పార్లమెంట్

# ప్రత్యేక సమావేశాలు

- మహిళా బిల్లు, డీలిమిటేషన్‌పై చర్చ
- ప్రభుత్వ తీరుపై విపక్షాల అసహనం
- వాడీవేడీగా సాగనున్న సమావేశాలు



న్యూఢిల్లీ,ఏప్రిల్15 (ప్రజా సీమ) : పార్లమెంట్ మరో చారిత్రక నిర్ణయానికి వేదిక కాబోతున్నది. మహిళా బిల్లు, డీ లిమిటేషన్ బిల్లు ఆమోదం కోసం ఉభయ సభలు గురువారం నుంచి మూడ్రోజులు సమావేశం కాబోతున్నాయి. మహిళా బిల్లును ఇప్పటికే ఆమోదంచారు. 2026 జనాభా లెక్కల మేరకు సీట్లు కేటాయిస్తామని ప్రకటించారు. అయితే ఇప్పుడు 2011 జనాభా లెక్కల మేరకే దీనిని మోదించే అవకాశం కనిపిస్తోంది. ఈ క్రమంలో పార్లమెంట్ ఉభయ సభలు వాడీవేడిగా సాగే అవకాశం ఉంది. ప్రస్తుతం ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న బిల్లు స్వరూపాన్ని విపక్షాలు వ్యతిరేకిస్తున్నాయి. అందువల్ల నేటి నుంచి సాగే సమావేశాలపై ఉత్కంఠత కొరసాగుతోంది. ఉభయ సభల్లోనూ బిల్లుల ఆవశ్యకతపై ప్రధాని మోడీ మాట్లాడుతారు. ఇప్పటికే కాంగ్రెస్ తన వ్యూహం ఖరారు చేసుకుంది. తృణమూల్ సహా అనేక పార్టీలు అధికార బిజెపి తీరును తప్పుపడుతున్నాయి. ఇకపోతే దేశంలో అసెంబ్లీ, లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన కోసం ఇప్పటివరకూ నాలుగు డీలిమిటేషన్ కమిషన్లు పని చేశాయి. ఇప్పుడు ఐదోది ఏర్పాటవుతోంది. ఇందులో రాష్ట్రాల నుంచి ఎన్నికయ్యే వారి సంఖ్యను 815గా, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 35గా పేర్కొంది. ఇందుకోసం రాజ్యాంగంలోని ఆర్టికల్ 81ని సవరించాలని నిర్ణయించింది. దీని ప్రకారం దేశంలో లోక్‌సభ స్థానాలు 54.54శాతం మేర పెరిగే అవకాశముంది. ఇప్పటి వరకూ ఆర్టికల్ 81(1) కింద రాష్ట్రాల నుంచి ఎన్నికయ్యే గరిష్ఠ లోక్‌సభ సభ్యుల సంఖ్య 530, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి ఎన్నికయ్యే వారి గరిష్ఠ సంఖ్య 20గా ఉన్నాయి. అయితే ప్రస్తుతం 543 లోక్‌సభ స్థానాలకే ఎన్నికలు జరుగుతున్నాయి. మహిళా రిజర్వేషన్లను 2029 నుంచి అమలు చేయడానికి వీలుగా 131వ రాజ్యాంగ సవరణ బిల్లు-2026ను కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తోంది. ఇందులో 2026 జనాభా

2లో

### ఆకలి తీరితేనే

# నిజమైన అభివృద్ధి

- అన్నార్తులకు అండగా అన్న క్యాంటీన్లు
- ఆహార భద్రత కోసమే ప్రజా ప్రభుత్వం కృషి
- ధరణికోటలో అన్న క్యాంటీన్ ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో 62 క్యాంటీన్ల ప్రారంభం
- రాష్ట్రంలో 269కి చేరిన అన్న క్యాంటీన్లు



ధరణికోట,(ప్రజా సీమ) ఏప్రిల్ 15 : పేదల ఆకలి తీరిస్తేనే అభివృద్ధి సాధించి నట్టు విశ్వసిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఎంత అభివృద్ధి సాధించినా పేదలకు పట్టెడన్నం

2లో

# టిడిపి కార్యనిర్వాహక అధ్యక్షుడిగా లోకేశ్

- పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా పల్లా కొనసాగింపు
- ఇద్దరు క్షేత్రస్థాయి నేతలకు పొలిట్ బ్యూరోలో స్థానం
- పార్టీ కార్యవర్గాన్ని పునర్నిర్మించిన చంద్రబాబు



అమరావతి, (ప్రజా సీమ) ఏప్రిల్ 15 : టిడిపి కీలక నిర్ణయం తీసుకుంది. పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా మంత్రి నారా లోకేశ్‌ను ప్రకటించింది. పార్టీకి ఇప్పటి వరకు జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్న లోకేశ్ ఓ రకంగా ప్రమోషన్ పొందారు. మెల్లగా ఆయన చంద్రబాబుకు ప్రత్యామ్నాయంగా ఎదుగుతున్నారు. ఇప్పటికే పార్టీలో అంతా తానై నడిపిస్తున్నారు. ఇకపోతే తెదేపా ఏపీ అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాస్ కొనసాగనున్నారు. పొలిట్‌బ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీలను ఈ మేరకు పార్టీ ప్రకటించింది. తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శులుగా రామ్మోహన్ నాయుడు, బైరెడ్డి శబరి, రాజేశ్ కిలార్‌లను పార్టీ నియమించింది. సీనియర్లకు గౌరవమిస్తూ.. కొత్తవారికి అవకాశాలు కల్పిస్తూ.. సామాజిక కోణంలో నూతన కమిటీల కూర్పు జరిగింది. విధేయత, కష్టపడే

2లో

# పేలిన గ్యాస్ సిలిండర్లు

### నలుగురు మృత్యువాత




శ్రీ సత్య సాయి,ఏప్రిల్15 : కదిరి రూరల్ మండలం కుమ్మరవాండ్లపల్లి గ్రామంలోని ఓ ఇంట్లో గ్యాస్ సిలిండర్లు పేలాయి. ఈ ప్రమాదంలో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో పది మంది తీవ్రంగా గాయపడ్డారు. గ్యాస్ మంటలు చుట్టు పక్కల వ్యాపించడంతో భారీ ప్రమాదం జరిగింది. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలికి చేరుకున్నారు. ÷ర్ సిబ్బంది మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ఘటనలో గాయపడిన వారిని వెంటనే కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం ధాటికి ఇల్లు పూర్తిగా ధ్వంసమైంది. గాయపడిన వారిలో పలువురి

2లో



### కాల్పుల విరమణ గడవు పొడిగించే

# ఛాన్స్ లేదు

- శాశ్వతమైన ఒప్పందం వైపే మొగ్గ చూపుతున్నాం
- ట్రంప్ మరోమారు కీలక వ్యాఖ్యలు

వాషింగ్టన్, ఏప్రిల్ 15 : పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు

2లో

# ఎపి ఇంటర్ ఫలితాలు విడుదల

- మొదటి సంవత్సరంలో 77 శాతం
- రెండో సంవత్సరంలో విద్యార్థులు 81 శాతం పాస్
- ఫలితాల్లో అమ్మాయిలదే హవా

అమరావతి, (ప్రజా సీమ)ఏప్రిల్ 15 : ఏపీ ఇంటర్ ఫలితాలు విడుదలయ్యాయి. బుధవారం ఉదయం మంత్రి నారా లోకేశ్ ఫలితాలను విడుదల చేశారు. ఈ ఏడాది ఇంటర్ ఫలితాల్లో రికార్డు స్థాయిలో ఉత్తీర్ణత నమోదు అయ్యింది. గత 12 ఏళ్లలో అత్యధికంగా మొదటి సంవత్సరం విద్యార్థులు 77 శాతం పాస్ అయ్యారు. రెండో సంవత్సరం విద్యార్థులు 81 శాతం పాస్‌తో రెండో అత్యుత్తమ ఫలితాలను సాధించారు. విద్యార్థులు తమ ఫలితాలనువెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు. మెసేజ్‌ను 9552300009 నంబర్‌కు వాట్సాప్‌లో పంపితే కూడా ఫలితాలు అందుబాటులో ఉంటాయి. ప్రభుత్వ, ప్రభుత్వ ఆధీన కళాశాలల్లో ఈ ఏడాది మెరుగైన ఫలితాలు వచ్చాయి. గవర్నమెంట్ జూనియర్ కాలేజీల్లో మొదటి సంవత్సరం 54 శాతం ఉత్తీర్ణత నమోదైంది. రెండో సంవత్సరం జీజేసీల్లో 68 శాతం పాస్ అయ్యారు.

2లో

# మళ్లీ తోక జాడిస్తున్న పాక్

- భారత్‌లో చొరబడేందుకు 800 మంది టెర్రరిస్టులు సిద్ధం!
- భారత్‌లోకి 800 మంది ఉగ్రవాదులను పంపేందుకు పాక్ భారీ కుట్ర
- సరిహద్దుల్లో 70 ఉగ్రవాద లాంచ్‌ప్యాడ్‌ల పునరుద్ధరణ
- భారత్‌లో ఎన్నికలు, మధ్యప్రాచ్య సంక్షోభమే పాక్‌కు అదును
- కొత్త వ్యూహంతో ఒకేసారి పలుచోట్ల నుంచి చొరబాట్లకు ప్లాన్



జమ్మూ, (ప్రజా సీమ) ఏప్రిల్ 15 : జమ్మూ కశ్మీర్‌లో మరోసారి అలజడి సృష్టించేందుకు పాకిస్థాన్ భారీ కుట్రకు తెరలేపింది. సుమారు 800 మంది ఉగ్రవాదులను భారత్‌లోకి పంపేందుకు పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ, ఆ దేశ సైన్యం ప్రణాళికలు రచిస్తున్నట్లు భారత నిఘా వర్గాలు బుధవారం హెచ్చరించాయి. దీని కోసం నియంత్రణ రేఖ (ఎల్ఓసీ),

2లో

PRGI Regd. No : APTEL/26/A0819
నేటిపత్రిక
ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక



# సంపాదకీయం

## దేశానికి దిశ చూపేలా బిల్లులపై చర్చించాలి !

చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన అంశాలపై పలు విమర్శలు వస్తున్నాయి. పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. రాజకీయ పార్టీలతో పాటు, పౌరసమాజంలోనూ అనుమానాలు ఉన్నాయి. ఈ నెల 16 నుంచి పార్లమెంట్ మూడు రోజుల పాటు ప్రత్యేకంగా సమావేశం కాబోతున్నది. అందువల్ల ఈ విషయంలో అనుమానాలు నివృత్తి చేయాల్సి ఉంది. అనుమానాలు వ్యక్తం చేస్తున్న వారు, ఆందోళనలు చేస్తున్న వారు, విమర్శలు చేస్తున్న వారి అభిప్రయాలకు విలువనివ్వాలి. పార్లమెంట్ వేదికగా సుదీర్ఘంగా చర్చించాలి. విపక్ష, స్వపక్ష నేతలు కూడా పరస్పర వివాదాల జోలికి పోకుండా ప్రజలకు అర్థమయ్యేలా సమగ్రంగా చర్చించాలి. అఖిలపక్ష సమావేశం కన్నా పార్లమెంటులో చర్చించడమే మేలు. ఎందుకంటే ఈ చర్చకు చట్టబద్దత ఉంటుంది. అలాగే సభ్యుల సూచనలు, సలహాలకు విలువ ఉంటుంది. ఎఐ వినియోగం, సాంకేతికత పెరిగిన ప్రస్తుత కాలంలో ఈ విషయాలపై వాటి సాయం కూడా పొందితే మంచిది. పార్టమెంటులో సుదీర్గ ఉపన్యాసాలకు తావులేకుండా, పరస్పర విమర్శలకు చోటు లేకుండా ఈ రెండు అంశాలపై సమగ్రంగా చర్చించాలి. దీనివల్ల ప్రజలకు కూడా అవగాహ కలిగేలా ఉండాలి. రాజకీయపార్టీలు స్వార్థ రాజకీయాలను పక్కన పెట్టి, ఈ అంశాలపై ఓ ఏకాభిప్రాయం వచ్చేలా చూడాలి. ఎందుకంటే మహిళా రిజర్వేషన్ బిల్లు ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉంది. నిజానికి మొన్నటి సార్వత్రిక ఎన్నికలకు ముందే పార్లమెంట్ ముందుకు వచ్చింది. అప్పుడే ఇది చట్టంగా మారివుంటే బాగుండేది. కొత్తగా జనాభా లెక్కల తరవాత దీనిని అమలు చేస్తామని గతంలో బిల్లు ప్రవేశ పెట్టినప్పుడు ప్రభుత్వం చెప్పింది. ఇప్పుడు 2011 జనాభా లెక్కల ప్రకారం అమలు చేస్తే అన్యాయం చేసినట్లు అవుతుంది. 2029లో సార్వత్రిక ఎన్నికలు జరిగితే ప్రజాస్వామ్యం మరింతగా వికసిస్తుందని, బలోపేతం అవుతుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. విధాన నిర్ణయాల్లో మహిళలు ఎప్పుడైతే క్రియాశీలంగా వ్యవహరిస్తారో అప్పుడు వికసిత్ భారత్ దిశగా ప్రయాణం మరింత బలపడుతుందని అభిప్రాయపడ్డారు. మహిళా రిజర్వేషన్ల చట్టాన్ని 2029 ఎన్నికల నుంచి అమలు చేసేందుకు 16వ తేదీ నుంచి 3 రోజులపాటు జరిగే పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో సవరణలను చేపట్టనున్న నేపథ్యంలో దేశంలోని మహిళలకు ప్రధాని ప్రత్యేకంగా లేఖ రాశారు. నిజానికి ఇప్పటికే మహిళల రిజర్వేషన్లు అమలు జరిగివుండాల్సింది. అనేక రంగాల్లో మహిళలు రాణిస్తున్నందున చట్టసభల్లోనూ వారి భాగస్వామ్యం పెరగాల్సిందే. చట్టసభల్లో వారి వాణి బలంగా వినిపిస్తే ప్రజాసామ్యం మరింత బలోపేతం అవుతుంది. అయితే లోక్‌సభ సీట్లు పెరిగితేనే మహిళల రిజర్వేషన్లు అమలు సులువవుతందని ప్రభుత్వ వాదనగా ఉంది. మహిళలకు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి వీలుగా ఇప్పుడున్న లోక్‌సభ స్థానాల గరిష్ఠ సంఖ్య 550ని గరిష్ఠంగా 850 వరకూ పెంచాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం 2027 జనాభా లెక్కల నోటిఫికేషన్ జారీ చేసినప్పటికీ అందుకు సంబంధించి లెక్కలు వెలువడటానికి ఆలస్యమవుతుందన్న ఉద్దేశంతోనే ముందస్తు గా ఈ రాజ్యాంగ సవరణ బిల్లులను తీసుకొస్తున్నట్లు కేంద ప్రభుత్వం పేర్కొంది. దాని ప్రకారం వెళ్తే ప్రజాస్వామ్య పక్రియలో మహిళా భాగస్వామ్యం పెంచడంలో జాప్యం జరుగుతుందని అభిప్రాయపడింది. కేంద్ర ప్రభుత్వం ఏ జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకోనేదీ ఈ బిల్లులో చెప్పలేదు. అయితే డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు కోసం ప్రతిపాదించిన బిల్లులో ఆ కమిషన్ ఏర్పాటయ్యే నాటికి అందుబాటు లో ఉన్న తాజా జనాభా లెక్కల ప్రకారం నియోజకవర్గాలను పునర్విభజించనున్నట్లు పేర్కొంది. అంటే దాని ప్రకారం ప్రస్తుతం అందుబాటు లో ఉన్న తాజా జనాభా లెక్కలు 2011వే కాబట్టి వాటి ప్రాతిపదికనే నియోజకవర్గాల పునర్విభజన జరిగే అవకాశముంది. 850 సీట్లను ఏ ప్రాతిపదికన పెంచబోయేదీ ఈ బిల్లులో స్పష్టత ఇవ్వకున్నా పార్లమెంటులో చర్చ సందర్భంగా ప్రభుత్వం చెప్పే అవకాశం ఉంది. అప్పుడు అన్ని రాష్ట్రాల్లో స్థానాలను 50శాతం పెంచుతామని చెబితే ఏయే రాష్ట్రాల్లో అసెంబ్లీ, పార్లమెంటు సీట్లు ఎన్ని పెరుగుతాయన్న దానిపై స్పష్టత వస్తుంది. ఆ రాష్ట్రాలకు వచ్చిన సీట్లను అంతర్గతంగా పునర్విభజించుకోవడానికి 2011 జనాభా లెక్కలు పనికొస్తాయి. అలా కాకుండా దేశం మొత్తాన్ని యూనిట్‌గా తీసుకొని 2011 జనాభా లెక్కల ఆధారంగానే పునర్విభజన చేపట్టాలని నిర్ణయిస్తే డీలిమిటేషన్ కమిషన్ అంతిమంగా నివేదిక ఇచ్చేంత వరకూ ఏ రాష్ట్రం లో ఎన్ని సీట్లు పెరుగుతాయన్న దానిపై స్పష్టత వచ్చే అవకాశం లేదు. నియోజకవర్గాల పునర్విభజన విషయంలో కమిషన్‌కు సహాయ పడటానికి ప్రతి రాష్ట్రం నుంచి 10 మందిని నియమిస్తారు. ఇందులో ఐదుగురు ఎంపీలు, ఐదుగురు ఎమ్మెల్యేలుంటారు. లోక్‌సభ సభ్యులను లోక్‌సభ స్పీకర్, ఎమ్మెల్యేలను అసెంబ్లీ స్పీకర్ నామినేట్ చేస్తారు. నియోజకవర్గాల పునర్విభజన కోసం రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సస్ కమిషనర్, సర్వేయర్ జనరల్ ఆఫ్ ఇండియా, వారి నామినీలను, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులను, భౌగోళిక పరిస్థితులపై అవగాహన ఉన్న నిపుణులను, ఇతరత్రా అవసరమైన వారిని పిలిచి మాట్లాడే అధికారం ఈ కమిషన్‌కు ఉంటుంది. కమిషన్ సభ్యుల్లో భిన్నాభిప్రాయాలు ఏర్పడితే మెజారిటీ సభ్యుల అభిప్రాయం చెల్లుబాటవుతుంది. డీలిమిటేషన్ బిల్లులో ఈ కమిషన్ ఏర్పాటు కావడానికి ముందు అందుబాటులో ఉన్న తాజా జనాభా లెక్కల ప్రకారం నియోజక వర్గాల పునర్విభజన జరుగుతుందని చెప్పింది తప్పితే స్పష్టంగా ఫలానా జనాభా లెక్కల ప్రాతిపదికన అని చెప్పలేదు. 2027 జనాభా లెక్కల సేకరణ జరుగుతున్న తరుణంలో 2011 జనాభా లెక్కలను ఎలా ప్రాతిపదికగా తీసుకుంటారని ప్రతిపక్షాలు ప్రశ్నించే వీలుండటంతో ఆ దాడి నుంచి తప్పించుకోవడానికి కేంద్ర ప్రభుత్వం తెలివిగా కమిషన్ ఏర్పాటయ్యే నాటికి ముందున్న జనాభా లెక్కల ప్రకారం ఈ కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పినట్లు కనిపిస్తోంది. అయితే ఇవన్నీ ఓక పజిల్‌లలాగా కనిపిస్తున్నాయి. అందువల్ల పార్లమెంట్ చర్చకు విలువ ఉంటుంది. అఖిలపక్షం కన్నా పార్లమెంటులో చేస చర్చలకే ప్రాధాన్యం ఉంటుంది.

## కాల్పుల విరమణ గడవు పొడిగించే ఛాన్స్ లేదు

కొనసాగుతున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌తో కొనసాగుతున్న కాల్పుల విరమణను పొడిగించే ఆలోచన తనకు లేదని.. శాశ్వతమైన ఒప్పందం వైపే తాము మొగ్గు చూపుతున్నామని అన్నారు. టెహ్రాన్‌తో చర్చలు కొనసాగుతున్నప్పటికీ.. కాల్పుల విరమణను పునరుద్ధరించకుండానే అవి ముగిసే అవకాశముందని తెలిపారు. చర్చలు ఏవిధంగా ముగిసినప్పటికీ ఇరాన్‌తో ఒప్పందం కుదిరితేనే అందరికీ మంచిదన్నారు. వాషింగ్టన్–టెహ్రాన్ మధ్య కాల్పుల విరమణ అంగీకారం గడువు ఈనెల 21తో ముగియనుంది. ఈ నేపథ్యంలో చర్చల ద్వారా శాశ్వత శాంతిఒప్పందం కుదుర్చుకోవాలని అమెరికా ఎదురుచూస్తున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ వేదికగా రాబోయే రెండు రోజుల్లో మరోసారి ఇరాన్ అధికారులతో సమావేశమవనున్నట్లు తెలిపారు. రెండోవిడత చర్చలపై ఆశాభావం వ్యక్తం చేస్తూ..ఆ రెండు రోజులు అద్భుతంగా ఉండబోతున్నాయన్నారు. గతంలో ఇరాన్‌లో ఉన్న అతివాద శక్తులు పోయి.. ప్రస్తుతం కొత్త పాలన నెలకొందన్నారు. కొత్త పాలకుతో కలిసి పని చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు.

## నేటినుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు

లెక్కలకు ముందే నియోజకవర్గాలను పునర్విభజించడానికి వీలు కల్పిస్తూ ఆర్టికల్ 55, 81, 82, 170, 330, 332, 334ఏలకు సవరణలు ప్రతిపాదించింది. రాజ్యాంగంలో గరిష్ఠంగా 550 లోక్‌సభ స్థానాలను పేర్కొన్నా ప్రస్తుతం 543 మాత్రమే ఉన్నాయి. అంటే.. గరిష్ఠ సంఖ్యలో 98.72 నియోజకవర్గాలే ఉన్నట్లు లెక్క. ఆ నిష్పత్తి ప్రకారం చూస్తే కేంద్ర ప్రభుత్వం కొత్త స్థానాల సంఖ్యను 840దాకా ఖరారుచేసే సూచనలున్నాయి. అయితే ఇదివరకు వివిధ పార్టీల నాయకులతో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు చర్చలు జరిపినప్పుడు.. మొత్తం స్థానాలను గంపగుత్తగా 50శాతం పెంచుతామని చెప్పారు. ఆ ప్రకారం చూస్తే ఇప్పుడున్న 543 స్థానాలు 816కి చేరే అవకాశం ఉంటుంది. ఆర్టికల్ 81(3)లో 2026 తర్వాత ప్రచురించే తొలి జనాభా లెక్కల ఆధారంగానే లోక్‌సభ నియోజకవర్గాలను పునర్విభజించాలని ఉంది. ఇప్పుడు దాన్ని సవరించి.. గతంలోని జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాలను పునర్విభజించడానికి తాజా బిల్లును కేంద్రం ప్రతిపాదించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 82 అసెంబ్లీ స్థానాల పునర్విభజన, ఆర్టికల్ 170 అసెంబ్లీ స్థానాల గరిష్ఠ సంఖ్య గురించి చెబుతున్నాయి. ఇప్పటివరకూ ఉన్న నిబంధనల ప్రకారం ఆర్టికల్ 82 కింద అసెంబ్లీ స్థానాలను పునర్విభజించాలంటే 2026 తర్వాత ప్రచురించే తొలి జనాభా లెక్కలను పరిగణనలోకి తీసుకోవాలి. ఇప్పుడు ఆ నిబంధనను సవరించి ప్రతి జనాభా లెక్కల తర్వాత అసెంబ్లీ స్థానాలను పునర్విభజించడానికి అవకాశం కల్పించారు. ఆర్టికల్ 334ఏలో ఇదివరకు 106వ రాజ్యాంగ సవరణ చట్టం–2023 (మహిళా రిజర్వేషన్ల చట్టం) ఆమోదం పొందిన తర్వాత చేపట్టే తొలి జనాభా లెక్కల ప్రాతిపదికన నిర్వహించే నియోజకవర్గాల పునర్విభజన తర్వాతే మహిళా రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. ఇప్పుడు దాన్ని సవరించి డీలిమిటేషన్ పక్రియ పూర్తయిన వెంటనే ఇవి అమల్లోకి వస్తాయని స్పష్టత ఇచ్చారు. 84వ రాజ్యాంగ సవరణ చట్టం–2001లో ఆర్టికల్ 55, 81, 82, 170, 330, 332లను సవరించి 1971 జనాభా లెక్కల ప్రకారమే పార్లమెంటు, అసెంబ్లీల సీట్లను కేటాయించాలని పేర్కొన్నారు. 2026 తర్వాత తొలి జనాభా లెక్కలు చేపట్టేంతవరకూ వాటిని పునర్విభజించకూడదని షరతు విధించారు. 2003లో చేసిన 87వ రాజ్యాంగ సవరణ చట్టంలో ఆర్టికల్ 81, 82, 170, 330లను సవరించి అసెంబ్లీ, లోక్‌సభ సీట్లను పెంచకుండా 2001 జనాభా లెక్కల ప్రకారం ఆయా రాష్ట్రాల్లోని స్థానాలను పునర్విభజించు కోవడానికి అవకాశం కల్పించారు. దీని ప్రకారం 2008లో నియోజకవర్గాల పునర్విభజన చేయగా 2009 ఎన్నికల్లో అవి అమల్లోకి వచ్చాయి. మహిళా రిజర్వేషన్లకు అనుగుణంగా దేశ వ్యాప్తంగా లోక్‌సభ, అసెంబ్లీ సీట్ల పునర్విభజన కోసం సుప్రీంకోర్టు ప్రస్తుత/ మాజీ న్యాయమూర్తి ఆధ్వర్యంలో డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు కానుంది. బిల్లు పార్లమెంటు ఉభయ సభల ఆమోదం పొంది చట్టరూపం దాల్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిన నాటి నుంచి కమిషన్ అమల్లోకి వస్తుంది. సుప్రీం కోర్టు ప్రస్తుత/మాజీ న్యాయమూర్తిని కేంద్ర ప్రభుత్వం కమిషన్ ఛైర్‌పర్సన్‌గా నియమిస్తుంది. కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్‌గానీ, ఆయన నామినీగానీ ఎక్స్‌అఫీషియో సభ్యుడిగా ఉంటారు. అలాగే రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారులు ఎక్స్ అఫీషియో సభ్యులుగా నియమితులవుతారు. ఇది దేశవ్యాప్తంగా ఉన్న పార్లమెంటు, అసెంబ్లీలతోపాటు, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ ప్రాంతంలోని అసెంబ్లీ స్థానాల పునర్విభజననూ చేపడుతుంది. తాజా జనాభా లెక్కల ఆధారంగా రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల వారీగా ఎన్ని లోక్‌సభ, అసెంబ్లీ స్థానాలు ఉండాలన్నది ఈ కమిషన్ నిర్ణయిస్తుంది. అలాగే రాష్ట్రాలవారీగా లోక్‌సభ, అసెంబ్లీ స్థానాలను విభజిస్తుంది.

### పేలిన గ్యాస్ సిలిండర్లు నలుగురు మృత్యువాత

పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని సమాచారం. ఘటనా స్థలిలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. గ్యాస్ మంటలు వేగంగా వ్యాపించడంతో స్థానికులు భయపడి బయటకు పరుగులు తీశారు.

## దేశవ్యాప్తంగా డీలిమిటిటేషన్ సెగలు

విధిస్తారా?' అని ఆయన ప్రశ్నిస్తున్నారు. ఉత్తరాది రాష్ట్రాలకు రాజకీయంగా లబ్ది చేకూర్చి, దక్షిణాది ప్రాబల్యాన్ని తగ్గించే ప్రయత్నం జరుగుతోందని ఆయన ఆరోపించారు. ఈ బిల్లుకు వ్యతిరేకంగా నేడు తమిళనాడు వ్యాప్తంగా నల్లజెండాలతో నిరసన తెలపాలని డీఎంకే పిలుపునిచ్చింది. ఈ మేరకు ఇంటింటిపై నల్లజెండాలు ఎగురవేయాలని రాష్ట్ర ప్రజలను స్టాలిన్ కోరారు. 'తమిళనాడు పోరాడుతుంది.. తమిళనాడు గెలుస్తుంది' అంటూ ఆయన ప్రకటించారు. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల విభజన జరిగితే, జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాది రాష్ట్రాల లోకసభ సీట్లు తగ్గి, ఉత్తరాది రాష్ట్రాల సీట్లు భారీగా పెరుగుతాయన్నది సీఎం స్టాలిన్ అభియోగం. అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల గొంతు నొక్కడం సమాఖ్య వ్యవస్థకే ప్రమాదకరమని ఆయన హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే నిధుల పంపిణీలో అన్యాయం జరుగుతోందని, ఇప్పుడు రాజకీయంగా కూడా మొండిచేయి ఎదురవుతుందని ఆయన వాదిస్తున్నారు. దక్షిణాది ఆత్మగౌరవం కోసం రాజీలేని పోరాటం చేస్తామని స్టాలిన్ స్పష్టం చేశారు. ఒకవేళ కేంద్రం ఈ బిల్లును ఉపసంహరించుకోకపోతే భారీ మూల్యం తప్పదని ఆయన హెచ్చరించారు. మరోవైపు, రేపు పార్లమెంటులో ఈ బిల్లు ప్రవేశపెట్టనున్న తరుణంలో విపక్షాలు ఐక్య పోరాటానికి సిద్ధమవుతున్నాయి. రాజ్యాంగ విలువలు, సమాఖ్య స్ఫూర్తిని కాపాడాలని కోరుతూ గళం ఎత్తేందుకు సిద్ధమయ్యాయి. ఈ పోరు కేవలం సీట్ల కోసం మాత్రమే కాదు, దక్షిణాది రాష్ట్రాల ఉనికి, గౌరవం కోసమని విపక్ష పార్టీలు చెబుతున్నాయి.

## బంగ్లా పౌరుల పడవ మునక

వెళ్తుండగా బలమైన ఈదురుగాలులు, కెరటాల ఉధృతి కారణంగా మునిగినట్లు వెల్లడించారు. కాగా.. ఈ పడవలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించారని, అది కూడా ప్రమాదానికి కారణమై ఉండొచ్చని తెలిపారు. ఈ పడవ ఏప్రిల్ 4న బంగ్లాదేశ్ నుంచి బయల్దేరినట్లు తెలుస్తోంది. కాక్స్ బజార్‌లోని శరణార్థుల శిబిరాల్లో ఉన్న వీరు కనీస జీవన సదుపాయాల కోసం మలేసియాకు వలస వెళ్తుండగా ఈ ఘోర ప్రమాదం చోటుచేసుకున్నట్లు ఐరాస అధికారులు వెల్లడించారు. వాస్తవానికి రోహింగ్యాలు.. మయన్మార్‌కు చెందినవారు. కానీ, 2017లో అక్కడి సైన్యం మారణహోమం నుంచి తప్పించుకునేందుకు లక్షలాది రోహింగ్యాలు బంగ్లాదేశ్‌కు తరలిపోయారు. దీంతో కాక్స్ బజార్‌లో శరణార్థి శిబిరాలు కిక్కిరిసిపోయాయి. అయితే, ఇటీవల ఇక్కడి పరిస్థితులూ క్షీణించడంతో వీరంతా ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయేందుకు వలసబాట పడుతున్నారు. ఈ క్రమంలోనే ప్రమాదకర సముద్ర ప్రయాణాలను ఎంచుకుంటున్నారు.

## మళ్లీ తోక జాడిస్తున్న పాక్

అంతర్జాతీయ సరిహద్దు వెంబడి సుమారు 70 ఉగ్రవాద లాంచ్‌ప్యాడ్‌లను పునరుద్ధరించినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం ప్రపంచ దేశాల దృష్టి మధ్యప్రాచ్య సంక్షోభంపై కేంద్రీకృతమై ఉండటం, అదే సమయంలో భారత్‌లో పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతుండటంతో ఇదే అదునుగా భావించి పాక్ ఈ కుట్రకు పాల్పడుతోందని ఓ అధికారి తెలిపారు. ఈ అవకాశాన్ని వాడుకొని భారీ ఎత్తున ఉగ్రవాదులను కశ్మీర్‌లోకి పంపాలని ఐఎస్ఐ, పాక్ సైన్యం భావిస్తున్నట్లు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని లాంచ్‌ప్యాడ్‌లకు ఇప్పటికే పెద్ద సంఖ్యలో ఉగ్రవాదులను తరలించి, చొరబాటుకు సిద్ధంగా ఉంచారని సమాచారం. ఇటీవలి కాలంలో భారత భద్రతా బలగాల అప్రమత్తతతో పలు చొరబాటు యత్నాలు విఫలమయ్యాయి. దీంతో పాక్ తన వ్యూహాన్ని మార్చుకుంది. ఇప్పుడు ఒకేసారి పలు ప్రాంతాల నుంచి 10 నుంచి 15 మంది చొప్పున ఉగ్రవాదుల బృందాలను పంపి, భద్రతా బలగాల దృష్టిని మరల్చాలని చూస్తోంది. ఈ పద్ధతిలో కనీసం కొందరైనా లోపలికి ప్రవేశించగలరని వారు భావిస్తున్నారు. గతేడాది భారత బలగాలు నిర్వహించిన 'ఆపరేషన్ సిందూర్' తర్వాత ఉగ్రవాద మౌలిక సదుపాయాలు దెబ్బతినడంతో పాక్‌పై ఒత్తిడి పెరిగింది. దీంతో కశ్మీర్‌లో కార్యకలాపాలు నిలిచిపోవడంపై లష్కరే తోయిబా వంటి ఉగ్రవాద సంస్థల నుంచి ఐఎస్ఐపై ఒత్తిడి వస్తున్నట్లు తెలుస్తోంది. స్థానిక నెట్‌వర్క్‌లు బలహీనపడటంతో, సరిహద్దుల నుంచి శిక్షణ పొందిన, యుద్ధ నైపుణ్యం ఉన్న ఉగ్రవాదులను పంపి భారీ దాడులకు పాల్పడాలని ఐఎస్ఐ యోచిస్తున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

## ఎపి ఇంటర్ ఫలితాలు విడుదల

ఇది గత 12 ఏళ్లలో అత్యధిక ఉత్తీర్ణతగా నమోదు అయింది. విద్యార్థులు, ప్రిన్సిపల్స్, లెక్చరర్ల సమిష్ఠి కృషి వల్లే ఈ ఫలితాలు వచ్చాయని అధికారులు తెలిపారు. అకడమిక్ ఎక్సలెన్స్ కోసం అందరూ కలిసి కృషి చేయడం ఫలించిందని ప్రశంసించారు. ఇంటర్ ఫలితాల్లో అబ్బాయిల కంటే అమ్మాయిలు మెరుగైన ఫలితాలు సాధించారు. ద్వితీయ సంవత్సరం అమ్మాయిల పాస్ శాతం 85శాతంగా నమోదయ్యింది. ప్రథమ సంవత్సరం అమ్మాయిల పాస్ శాతం 81శాతంగా నమోదు అయ్యింది. రీకౌంటింగ్ / రీవెరిఫికేషన్ దరఖాస్తులలను ఏప్రిల్ 20 నుంచి 27 వరకు వరకు స్వీకరిస్తారు. స్కాన్ కాపీతో రీవెరిఫికేషన్‌కు అవకాశం ఉంది. సప్లిమెంటరీ పరీక్షలు మే 21 నుంచి జూన్ 4 వరకు థియరీ పరీక్షలు, జూన్ 7 నుంచి 11 వరకు ప్రాక్టికల్స్ రెండు సెషన్లలో పరీక్షల నిర్వహణ ఉంటుంది. మొదటి సంవత్సరం పాస్ అయిన వారికి ఇంప్రూవ్‌మెంట్‌కు ఛాన్స్ ఉంది. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పూర్తి పరీక్షలు రాయాల్సి ఉంటుంది. ఫెయిల్ అయిన విద్యార్థులు నిరాశ చెందవద్దని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. తిరిగి కృషి చేసి విజయం సాధించాలని వారికి పిలుపు ఇచ్చారు. ఈ సమయంలో తల్లిదండ్రులు విద్యార్థులకు మానసిక బలం ఇవ్వాలని, భవిష్యత్తు లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని విజయాలు సాధించాలని మంత్రి లోకేశ్ ఆకాంక్షించారు.

## టిడిపి కార్యనిర్వాహక అధ్యక్షుడిగా లోకేశ్

తత్వం, అనుభవం లెక్కించి అధిష్ఠానం పదవులు ఇచ్చింది. నామినేటెడ్ పదవుల్లో అవకాశాలు రాని వారికి పార్టీ పదవుల ద్వారా న్యాయం కల్పించింది. అన్ని సమీకరణాలు బేరీజు వేసుకుని కమిటీల కూర్పుపై పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు కసరత్తు చేశారు. 29 మందితో పొలిట్ బ్యూరో, 31 మందితో జాతీయ కమిటీ, 185 మందితో రాష్ట్ర కమిటీ కూర్పు చేశారు. జాతీయ ప్రధాన కార్యదర్శులు–3, జాతీయ ఉపాధ్యక్షులు–18, జాతీయ అధికార ప్రతినిధులు–10 రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు–7, రాష్ట్ర ఉపాధ్యక్షులు–16, రాష్ట్ర అధికార ప్రతినిధులు–14, రాష్ట్ర జోనల్ కో–ఆర్డినేటర్లు–10, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు–59, రాష్ట్ర కార్యదర్శులు–77 తో పునర్నిర్మించారు. ఓ మండల పార్టీ అధ్యక్షురాలికి, ఓ క్లస్టర్ ఇన్చార్జికి నేరుగా పొలిట్ బ్యూరోలో చోటు కల్పిస్తూ సంచలన నిర్ణయం తీసుకకున్నారు.

## ఆకలి తీరితేనే నిజమైన అభివృద్ధి

లేకపోతే అది వృథా అని ఆయన వ్యాఖ్యానించారు. అందుకే రాష్ట్రవ్యాప్తంగా అన్నార్తుల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసినట్టు వివరించారు. పలనాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గం, ధరణికోటలో కార్మికులతో కలిసి సీఎం చంద్రబాబు అన్న క్యాంటీన్‌ను ప్రారంభించారు. ధరణికోటలో ఏర్పాటు చేసిన రూరల్ అన్న క్యాంటీన్ ప్రారంభించిన అనంతరం రూ.5 వెచ్చించి టోకెన్ కొనుగోలు చేసిన ముఖ్యమంత్రి కార్మికులతో కలిసి భోజనం చేశారు. అంతకముందు క్యాంటీన్‌కు వచ్చిన పేదలు, కార్మికులకు ఆయన స్వయంగా భోజనం వడ్డించారు. లబ్దిదారులతో ముచ్చటిస్తూ అన్న క్యాంటీన్‌లోనే సీఎం ఆహారాన్ని తీసుకున్నారు. అన్న క్యాంటీన్లలో అందిస్తున్న భోజనం రుచి, శుభ్రత, నాణ్యతల గురించి ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. దీనిపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "కడుపు నిండితేనే నిజమైన అభివృద్ధి నేను నమ్ముతాను. అందుకే పేదవాడి ఆకలికి తీర్చడానికి ప్రజాప్రభుత్వం అన్న క్యాంటీన్లు తెచ్చింది. పేదవాడికి పట్టెడన్నం పెట్టడమే నా రాజకీయం అని ఎన్టీఆర్ రూ.2 లకే కిలో బియ్యం ఇచ్చి ఆహార భద్రత పథకానికి నాంది పలికారు. నిత్యాన్నదాతగా డొక్కా సీతమ్మ పేరు అజరామరం. ఆకలి అన్న వాళ్ల కాదనకుండా అన్నం పెట్టడం మన సంస్కృతిలోనే ఉంది.

# ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చాటిన పుల్లంపేట విద్యార్థిని: దివ్యశ్రీ



పుల్లంపేట ప్రజా సీమ న్యూస్: బుధవారం విడుదలైన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాల్లో పుల్లంపేట మండలానికి చెందిన విద్యార్థిని పిడికిటి దివ్యశ్రీ అద్భుత ప్రతిభ కనబరిచింది. 470 మార్కులకు గాను 466 మార్కులు సాధించి తిరుపతి నగరంలోని అశ్వమేధా జూనియర్ కాలేజీలో ప్రథమ స్థానాన్ని దక్కించుకుని సత్తా చాటింది . అశ్వమేధ జూనియర్ కళాశాలను తిరుపతి సిటీలోనే ప్రథమ స్థానంలో నిలిపింది. దివ్యశ్రీ విజయంతో ఆమె తల్లిదండ్రులు పిడికిటి సుధాకర్ నాయుడు పిడికిడి భార్గవి కుటుంబ సభ్యులు ఆనందంతో ఉప్పొంగిపోయారు. తమ కుమార్తె సాధించిన ప్రతిభకు గర్వంగా ఉందని తెలిపారు. ఈ విజయానికి తోడ్పడిన కాలేజీ యాజమాన్యం మరియు అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా దివ్యశ్రీ మాట్లాడుతూ, తన విజయానికి ప్రధాన కారణం తల్లిదండ్రుల ప్రోత్సాహం, గురువుల మార్గదర్శకత అని పేర్కొంది. భవిష్యత్తులో ఇంకా కష్టపడి మరింత మంచి ఫలితాలు సాధించాలని సంకల్పం వ్యక్తం చేసింది. ఉన్నత విద్యలో ముందుకు సాగి మంచి స్థానం సంపాదించాలని తన లక్ష్యమని తెలిపింది. పుల్లంపేట మండలానికి చెందిన ఈ యువ ప్రతిభ సాధించిన విజయంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ, దివ్యశ్రీకి మరియు ఆమె కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆమె భవిష్యత్తులో ఇంకా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

# పుల్లంపేటలో సెన్సస్ ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహణ




పుల్లంపేట ప్రజాసీమన్యూస్: తిరుపతి జిల్లా పుల్లంపేట మండల ప్రజా పరిషత్ సభాభవనంలో సెన్సస్‌కు సంబంధించి సూపర్వైజర్లు, ఎన్రోల్మెంట్ అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మాట్లాడుతూ, సెన్సస్ ప్రక్రియను క్రమపద్ధతిలో, పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి ఇంటి వివరాలను ఖచ్చితంగా నమోదు చేయడం అత్యంత ముఖ్యమని, ఎలాంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్తగా పని చేయాలని అధికారులకు మార్గనిర్దేశం చేశారు. ఎంపీడీవో జయశ్రీ మాట్లాడుతూ, సెన్సస్ ట్రైనింగ్ ద్వారా సూపర్వైజర్లు మరియు ఎన్రోల్మెంట్ అధికారులు తమ బాధ్యతలను సమర్థంగా నిర్వహించగలరని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ ప్రతి కుటుంబానికి చేరుకుని సమగ్ర సమాచారం సేకరించాలని సూచించారు. సెన్సస్ అనేది దేశ అభివృద్ధికి కీలకమైన ప్రక్రియ అని, దీనివల్ల ప్రభుత్వ పథకాలు ప్రజలకు సమర్థవంతంగా చేరేలా చేయవచ్చని తెలిపారు. అందువల్ల ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి సెన్సస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులు పిలుపునిచ్చారు. ఈ శిక్షణా కార్యక్రమంలో మండలంలోని ఆర్ఐ రాజశేఖర్ సర్వేరు ఓబయ్య ట్రైనింగ్ సూపర్వైజర్ ప్రసాద్ రెడ్డి సూపర్వైజర్లు, ఎన్రోల్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# రైతు సమస్య పరిష్కారానికి కృషి చేస్తా

## - కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత



వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ: రైతుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత నాయక్ అన్నారు. బుధవారం బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు పుష్పలత నాయక్ ని ఆ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఆ మేరకు జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆమెకు నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవి బాధ్యతలు అప్పగించడం సంతోషంగా ఉందని, తనకు ఇచ్చిన పదవికి సరైన రీతిలో సమన్వయ పరుచుకుని రైతుల సమస్యల పట్ల చిత్తశుద్ధి కలిగి ఉంటానని హామీ ఇచ్చారు. రైతు ప్రతి సమస్యని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అంతేకాకుండా ఈ పదవి బాధ్యతలు అప్పగించిన బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి వంగల శశిభూషణ్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు జంగిటి వెంకట సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షుడు బత్తల పవన్ కుమార్, అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు అశోక్ కుమార్ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంకిత భావంతో పార్టీకి, సంబంధిత విభాగం బలోపేతానికి కృషి చేస్తానని ఆమె వెల్లడించారు.

# అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

## - అగ్నిమాపక కేంద్ర అధికారి బి.శివరామిరెడ్డి



వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ: అగ్నిప్రమాదాల నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించినట్లు వేంపల్లె అగ్నిమాపక కేంద్ర అధికారి బి.శివరామిరెడ్డి అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా బుధవారం ప్రధాన కూడళ్ల ప్రాంతాల్లో కరపత్రాలు పంపిణీ చేశారు. అలాగే అగ్నిప్రమాదాల నిరోధక చర్యలు, రెస్క్యూ తదితర పద్ధతుల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ సాలార్, చిన్ను, సంజీవ్ రెడ్డి, సురేంద్రరెడ్డి, భీమాంజనేయులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ ఫలితాల్లో శ్రీ విద్యా వికాస్ ప్రభంజనం

## - రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచిన ఇద్దరు విద్యార్థులు

## - ప్రిన్సిపాల్,కరెస్పాండెంట్ శివశంకర్ హర్షం





మదనపల్లె (ప్రజా సీమ) : ఏపీ ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ - 2026 ఫలితాలలో అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లి పట్టణంలోని శ్రీ విద్యా వికాస్ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు.జూనియర్ ఎంపీసీ విభాగంలో 470 మార్కులకుగాను ఏ.సిరివల్లి 466 మార్కులు,కె.త్రివిక్రమ్ 464,డి.శిరీష 463,ఎస్.బాలాజీ 463,టి.సాగర్ 460,ఇ.కీర్తి 459 మార్కులు సాధించారు.అదేవిధంగా 400 ఆపైగా మార్కులు 52 మంది విద్యార్థులు సాధించారు.జూనియర్ బైపిసి విభాగంలో 455 మార్కులకుగాను ఎస్.నజ్మా 451,ఎస్.సుఫిన 444,ఇ.మౌనిక 443,ఎస్.సల్మా 438,ఎస్.మరియం 433,దీక్షిత 432,ఎస్.షాఫిన్ తాజ్ 432 మార్కులు,జుహ 430 మార్కులు సాధించారు.మొత్తం 20 మంది విద్యార్థులు 400 పైగా మార్కులు సాధించారు.జూనియర్ సిఈసి విభాగంలో 500 మార్కులకుగాను ఎస్.రెడ్డి ప్యారి 488,ఎస్.రోషిని 482 మార్కులు,ఎస్.సుఫియా ఫాతిమా ఖానం 482,కె.స్పందన 480,ఎస్.హిమ బిందు 470,సి.మికిలనాథ్ 464,ఎస్.రాకేష్ కుమార్ 458,హెచ్.తేజ శ్రీ 457 మార్కులు సాధించగా,మొత్తం 30 మంది విద్యార్థులు 400 పైగా మార్కులు సాధించి సత్తాచాటారు.సీనియర్ బైపీసీ విభాగంలో 1000 మార్కులుగాను ఎస్.జియా అంజుమ్ 974,ఎం.లిఖిత శ్రీ 971,ఎ.తస్మియా 943,పి.మనోహర్ రెడ్డి 940,ఎస్.ప్రీతిక 930 మార్కులు టి.దాకేశ్ రెడ్డి 924 మార్కులు సాధించారు.సీనియర్ ఎంపీసీ విభాగంలో 1000 మార్కులుగాను వి.అభిషేక్ 964,ఏ.రేహాన్ 957,ఈ.రెడ్డి శేఖర్ 956 మార్కులు,ఈ.లాస్య 951 మార్కులు సాధించారు.


సీనియర్ సీఈసీ విభాగంలో 1000 మార్కులకుగాను ఎస్.హురేరా 933,సి.విష్ణువర్ధన్ రెడ్డి 888,ఎస్.ఎం.డి లుక్మాన్ 874,కె .భార్గవ్ 848 మార్కులు సాధించి ప్రతిభ చాటారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్,కరస్పాండెంట్ ఇర్రి శివశంకర్,డైరెక్టర్ సి.రెడ్డెప్ప నాయుడులు మాట్లాడుతూ ఇంటర్ ప్రథమ మరియు ద్వితీయ సంవత్సరంలో సాధారణ విద్యార్థులచే అసాధారణ ఫలితాలు సాధించడం జరిగిందన్నారు.ముఖ్యంగా ఫస్టియర్ నందు ఎంపిసిలో ఏ.సిరివల్లి 466 మార్కులు,ఎస్.నజ్మా 451 మార్కులతో రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానంలో నిలవడం తమ కళాశాలకే గర్వకారణమన్నారు.పరీక్షకు హాజరైన విద్యార్థులలో 90 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు.తొలిప్రయత్నంలోనే ఇంతటి గొప్ప ఫలితాలు సాధించడం సరికొత్త అధ్యాయమన్నారు.ఇంతటి గొప్ప ఫలితాలు సాధించిన విద్యార్థులకు,కృషి చేసిన అధ్యాపకులకు,సహకరించిన తల్లిదండ్రులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.ఇదే స్ఫూర్తితో పనిచేసి భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాలను సాధిస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు.

# ఇంటర్ ఫలితాల్లో ఉషాకిరణ్ పూర్వ విద్యార్థుల ప్రతిభ

## - కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి







వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ: ఇంటర్ పరీక్షల ఫలితాల్లో స్థానిక ఉషాకిరణ్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు ప్రతిభ కనబరచినట్లు కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి అన్నారు. ద్వితీయ సంవత్సరం మల్లంగి తనుశ్రీ 988(ఎంపిసి), పుచ్చా గురుతేజిని 984(ఎంపిసి), ప్రథమ సంవత్సరం గజ్జల హరిని 466(ఎంపిసి), కొరివి స్నేహిత 465(ఎంపిసి) మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభను చూపారని కొనియాడారు. వీరి పట్ల కరస్పాండెంట్ తో పాటు ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేస్తూ పూర్వ విద్యార్థినిలను అభినందించారు. భవిష్యత్ లో మరింత ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు.

# జాతీయస్థాయి విజయ ఘనత

## - మై భారత్ బడ్జెట్ క్వెస్ట్-2026 పోటిల్లో ట్రిపుల్ ఐటీ విద్యార్థుల విశేష ప్రతిభ




వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ :ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీకి చెందిన విధ్యార్థులు జాతీయస్థాయి విజయ ఘనత సాధించారు. మై భారత్ బడ్జెట్ క్వెస్ట్– 2026 పోటిల్లో ట్రిపుల్ ఐటీకీ చెందిన 30 మంది విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. దేశ వ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు పాల్గొన్న ఈ పోటిల్లో ట్రిపుల్ ఐటీ విద్యార్థులు తమ మేధస్సు, విశ్లేషణ సామర్థ్యం, బడ్జెట్ పై లోతైన అవగాహనతో ప్రత్యేక గుర్తింపు పొందడం గర్వకారణమని డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, పరిపాలనాధికారి రవికుమార్ లు వెల్లడించారు. వీరి ప్రతిభను ట్రిపుల్ ఐటీ క్యాంపస్ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ భవిష్యత్ లో మరిన్ని విజయాలు సొంతం చేసుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థుల కృషి, పట్టుదల, అంకితభావం విజయానికి కారణమని వ్యక్త పరిచారు.

# ఇంటర్ ఫలితాల్లో అక్షర ప్రభంజనం - అన్ని విభాగాల్లో ఉత్తమ ఫలితాలు






వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ: ఇంటర్ పరీక్షల ఫలితాల్లో స్థానిక అక్షర బాలికల జూనియర్ కళాశాల ప్రభంజనం సృష్టించింది. బుధవారం విడుదలైన ఫలితాల్లో ఇంటర్ ప్రథమ సంవత్సరం బైపిసి విభాగంలో ఎన్.వసంత కుమారి 433, ఎంపిసిలో ఆర్.భవజ్ఞ 447, సిఇసిలో టి.గౌతమి 426 మార్కులతో అన్ని విభాగాల్లో మండల స్థాయి మొదటి స్థానంలో నిలిచారని కరస్పాండెంట్ భూమిరెడ్డి విజయభారతి హర్షం వ్యక్తం చేశారు. అలాగే ద్వితీయ సంవత్సరం ఎంపిసి విభాగంలో ఎన్.వైష్ణవి సుకన్య 968, బైపిసిలో ఎస్.నిషాద్ 970 మార్కులతో మండల స్థాయి మొదటి స్థానంలో నిలిచారన్నారు. దీంతో కరెస్పాండెంట్ తో పాటు అధ్యాపక బృందం ఫలితాల పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు.

PRGI Regd. No : APTEL/26/A0819
నేటిపత్రిక
ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక


# ఇంటర్ ఫలితాల్లో సత్తాచాటిన శ్రీ మదనపల్లె జూనియర్ కళాశాల

## - విద్యార్థులను అభినందించిన కరస్పాండెంట్ మహేశ్వర్ రెడ్డి




మదనపల్లె : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా బుధవారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో పట్టణంలోని శ్రీ మదనపల్లె జూనియర్ కళాశాల విద్యార్థులు చరిత్ర సృష్టించారు.ఇందులో మొదటి సంవత్సరం జూనియర్ ఎంపీసి నందు టి.లోహిత్ రెడ్డి 470 మార్కులకు 463 మార్కులు,బి.షణ్ముఖ ప్రియ 463,కె.మాలతీ 462,పి.సిరి వెన్నెల 462 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు.అదేవిధంగా జూనియర్ బైపిసి నందు ఏం.దివ్య 440 మార్కులకుగాను 421,బి.ఉదయ్ శంకర్ 421 మార్కులు సాధించాడు.జూనియర్ సిఈసి నందు సి.షహిలా భాను 500 మార్కులకుగాను 479,పి.లోకేశ్వరి 447 మార్కులు సాధించారు.అదేవిధంగా ద్వితియ సంవత్సరం ఫలితాలలో సీనియర్ ఎంపీసి నందు కె.భాను తేజ 1000 మార్కులకుగాను 988 మార్కులు,బి.దక్షిత 986 మార్కులు,పి.గంగోత్రి 985,జి.మౌర్య తేజ 984,బి.అయిషా 981,ఎస్ఏండి సిద్ధిక్ 981,ఎస్.అయిషా 980 మార్కులు సాధించారు.అదే క్రమంలో సీనియర్ బైపిసి నందు కె.అనిషా 1000 మార్కులకు 971,కె.షణ్ముఖ ప్రియా 971తో అగ్రభాగాన నిలిచారు.సీనియర్ సిఈసిలో కె.రెడ్డిభాను 1000 మార్కులకుగాను 936 మార్కులు సాధించడం అద్భుత ప్రతిభ కనభరిచారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఎస్.మహేశ్వర్ రెడ్డి,ప్రిన్సిపాల్ మల్లికార్జునలు మాట్లాడుతూ ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది మా విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించడం గర్వంగా ఉందన్నారు.ఇంతటి ఘన విజయాన్ని అందించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.అలాగే కేక్ కట్ చేసి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకొని,ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని ఆకాంక్షించారు.ఇంతటి అపూర్వ విజయానికి కారణమైన విద్యార్థులకు,కష్టపడి పనిచేసిన అధ్యాపకులు,సహకారం అందించిన తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో అగ్రగామిగా నిలిచిన శ్రీ వెంకటరెడ్డి సిద్ధార్ధ

## - రాష్ట్రస్థాయి ర్యాంకులతో సత్తాచాటిన విద్యార్థులు
## - అభినందించిన ప్రిన్సిపల్ వెంకటరెడ్డి,ఏఓ హేమంత్ కుమార్




మదనపల్లె (ప్రజా సీమ) : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బుధవారం వెలువరించిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో మదనపల్లె పట్టణంలోని శ్రీ వెంకటరెడ్డి సిద్ధార్థ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించి ప్రభంజనం సృష్టించారు. ఎంపీసీ సీనియర్ విభాగంలో 1000 మార్కులకుగాను శ్రీజ,సమీనాలు 990,దీక్షిత,రుహీనాజ్,తబసుంలు 988,సమీర్,హితేష్,అజయ్ కుమార్లు 987,మిన్హాజ్,లక్ష్మరెడ్డి,మేఘన,లక్ష్మీ కుమార్ 985 మార్కులు సాధించారు.జూనియర్ ఎంపీసీ విభాగంలో 470 మార్కులకుగాను గగన్ సాయి 466,పిజి పవన్,జాస్మిన్,ఆర్.మేఘన,శరణ్య 465లు మార్కులు సాధించారు.యశశ్రీ,ఇందు,కీర్తిశ్రీ 464,తనూజ్,యశ్విని,తేజశ్రీ 463,సాదియా తబస్సుమ్,ప్రశాంత్ 462 మార్కులు సాధించారు.సీనియర్ బైపీసీ విభాగంలో 1000 మార్కులకుగాను నందకిషోర్,విద్యశ్రీలు 967,హలీమా సాధియా,అక్షయ జాహ్నవి 956 మార్కులు సాధించారు.జూనియర్ బైపీసీ విభాగంలో 455 మార్కులకు గాను ఊహ 447,ఫరూక్ 439 వర్షిని 438,జశ్వంత్,ఇర్ఫా సమ్రీన్ లు 430 మార్కులు సాధించారు.ఎంఈసీలో 500 మార్కులకుగాను జ్ఞానేశ్వర్ 485,వెంకటేష్ 482 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏడాది ఇంటర్మీడియట్ ఫలితాల్లో తమ కళాశాల అగ్రపథాన నిలుస్తోందన్నారు.దీని వెనుక విద్యార్థుల కఠోర శ్రమ, అధ్యాపకుల కృషి ఎంతో దాగి ఉందని ప్రశంసించారు.రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి,ఏఓ హేమంత్ కుమార్,అధ్యాపకులు అభినందించారు.

# కలకడలో పంచాయతీ కార్యదర్శులకు రెసిడెన్షియల్ శిక్షణ

## - ఎంపీడీవో భాను ప్రసాద్



కలకడ(ప్రజా సీమ) : అన్నమయ్య జిల్లాలో గ్రామ స్వచ్ఛత, చెత్త నిర్వహణపై అవగాహన పెంచేందుకు కలకడ మండలంలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కలకడ గ్రామపంచాయతీ పరిధిలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని జిల్లా స్థాయి లోకల్ ట్రైనింగ్ సెంటర్‌గా గుర్తించి, జిల్లాలో పనిచేస్తున్న 30 మంది పంచాయతీ కార్యదర్శులకు రెసిడెన్షియల్ శిక్షణ అందించారు. ఈ శిక్షణ కార్యక్రమం ఏప్రిల్ 13 నుంచి జూన్ 15 వరకు కొనసాగుతుంది. ఈ సందర్భంగా కార్యదర్శులకు గ్రామాల్లో తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి సేకరించే విధానంపై ప్రాయోగికంగా శిక్షణ ఇచ్చారు. క్షేత్రస్థాయిలో చెత్త సేకరణ, వర్గీకరణ విధానాలను ప్రత్యక్షంగా చూపించి, పాల్గొన్న వారితో ప్రాక్టికల్‌గా అమలు చేయించారు. కార్యక్రమంలో డిడిఓ లక్ష్మీపతి మాట్లాడుతూ, ప్రభుత్వం నుంచి ప్రజలకు వచ్చే ఐ వి ఆర్ ఎస్ కాల్స్ గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలని, సచివాలయం సిబ్బంది ద్వారా విస్తృతంగా ఐఇసి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఎంపీడీవో భాను ప్రసాద్ మాట్లాడుతూ, గ్రామాల పరిశుభ్రతలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకమని, ఈ శిక్షణ ద్వారా గ్రామాల్లో చెత్త నిర్వహణ మరింత మెరుగుపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి శైలజ, రిసోర్స్ పర్సన్స్ రామ్మూర్తి, రాజు, మధు మరియు అన్నమయ్య జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన 30 మంది పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో స్వచ్ఛతపై మరింత అవగాహన పెరిగి, చెత్త నుండి సంపద సృష్టించే దిశగా ముందడుగు పడుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# అగ్నిమాపకశాఖచే మదనపల్లెలో అవగాహన ర్యాలీ

## - ప్రారంభించిన జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి - హాజరైన ప్రాంతీయ అగ్నిమాపక అధికారి ఎం.భోపాల్ రెడ్డి





మదనపల్లె (ప్రజా సీమ) : జాతీయ అగ్నిమాపక వారోత్సవాలు – 2026లో భాగంగా రెండవ రోజైన బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపకశాఖ కర్నూల్ జోన్ ప్రాంతీయ అగ్నిమాపక అధికారి ఎం.భోపాల్ రెడ్డి మదనపల్లె అగ్నిమాపక కేంద్రానికి విచ్చేశారు.అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి, మదనపల్లె డీఎస్పీ బి.పావని,స్థానిక మహిళా డిగ్రీకళాశాల విద్యార్థినీలు,సిబ్బంది,శ్రీ శ్రీనివాస డిగ్రీ కళాశాల విద్యార్థులు,సిబ్బంది అగ్నిమాపక కేంద్రానికి విచ్చేశారు.వీరికి అగ్నిమాపక సిబ్బంది అగ్నిమాపక శాఖలో ఉపయోగించే వివిధ రకాల పరికరాల గురించి క్షుణ్ణంగా తెలియజేశారు.అనంతరం జిల్లా ఎస్పీ జెండా ఊపి అగ్నిమాపక అవగాహన ర్యాలీని ప్రారంభించారు.ఈ అవగాహనా ర్యాలీ మదనపల్లి అగ్నిమాపక కేంద్రం నుండి టౌన్ బ్యాంక్ సర్కిల్,హోప్ స్కూల్ నుంచి బెంగళూరు బస్టాండ్ వరకు ప్రజలకు అవగాహన కల్పిస్తూ ముందుకు సాగింది.అదే విధంగా అగ్ని మాపక నివారణ చర్యలు గురించి వివరించే కరపత్రాలను ప్రజలకు పంచి పెడుతూ ముందుకు సాగారు.అదేక్రమంలో బెంగళూరు బస్టాండ్ వద్ద అగ్నిమాపక సిబ్బంది నిర్వహించిన అగ్నిమాపక విన్యాసాలను ప్రజలను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ప్రాంతీయ అగ్నిమాపక అధికారి బి.భోపాల్ రెడ్డి మాట్లాడుతూప్రజలు అగ్నిప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని,అగ్ని ప్రమాదాల నివారణ చర్యల గురించి వివరించారు. అన్నమయ్య జిల్లా అగ్నిమాపక అధికారి వి.ఆదినారాయణ మాట్లాడుతూ దురదృష్టవశాత్తు అగ్ని ప్రమాదం ఏదైనా సంభవించినప్పుడు వెంటనే101కుఫోన్‌చేసి తెలియజేయాలని సూచించారు.ఈ కార్యక్రమం లోఅగ్నిమాపక కేంద్రాధికారి జి.శివప్ప,సిబ్బంది పాల్గొన్నారు.

# మిట్స్ వర్శిటీలో జాతీయస్థాయి సింపోజియం మేకొనన్స్ - 2K26

## - హాజరైన ప్రముఖ సైంటిస్ట్ డి.దీపక్ సింగ్





కురబలకోట (ప్రజా సీమ) : మదనపల్లె సమీపంలో గల (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు డిపార్ట్మెంట్ ఆఫ్ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగము వారు బుధవారం జాతీయ స్థాయి సాంకేతిక సింపోజియం మేకొనన్స్ – 2K26ను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డి.దీపక్ సింగ్,సైంటిస్ట్ – డి,సెంట్రల్ మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నాలజీ ఇనిస్టిట్యూట్ (సీఎంటిఐ),బెంగళూరు పాల్గొని,జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెకానికల్ ఇంజనీరింగ్ ఎవర్ గ్రీన్ అని,కోర్ జాబ్స్ చేసే వారికి కెరీర్ గ్రోత్ బాగుంటుందని అన్నారు.సి.ఎమ్.టి.ఐ సంస్థ నందు ఇంజినీరింగ్ విద్యార్థులకు లభించే ఉద్యోగ అవకాశాలపై వివరించారు.మెకానికల్,ప్రొడక్షన్,మెటలర్జీ,మెకాట్రానిక్స్,ఎలక్ట్రానిక్స్ మరియు కంప్యూటర్ సైన్స్ విభాగాలకు చెందిన విద్యార్థులకు విస్తృత అవకాశాలు ఉన్నాయని తెలిపారు.గ్రాడ్యుయేట్ అప్రెంటిస్,టెక్నీషియన్ అప్రెంటిస్,ప్రాజెక్ట్ అసోసియేట్,రీసెర్చ్ ఫెలో వంటి పోస్టుల ద్వారా కెరీర్‌ను ప్రారంభించవచ్చునని తెలిపారు.అలాగే సి.యెన్.సి మెషినింగ్,రోబోటిక్స్,ఇండస్ట్రీ 4.0 మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత తయారీ రంగాల్లో ఉన్న అవకాశాలను వివరిస్తూ,విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై పట్టుసాధించాలని సూచించారు.గేట్ వంటి పరీక్షల ద్వారా లేదా నేరుగా నోటిఫికేషన్లకు దరఖాస్తు చేయడం ద్వారా సి.ఎమ్.టి.ఐ సంస్థలో అవకాశాలు పొందవచ్చని తెలిపారు.అదనంగా ఇంటర్న్‌షిప్‌లు,ఇండస్ట్రియల్ విజిట్స్ మరియు ప్రాజెక్ట్ వర్క్ ద్వారా అనుభవాన్ని పెంపొందించుకోవడం అవసరమని,టెక్నికల్ స్కిల్స్‌తో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు టీమ్‌వర్క్‌ను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్,డీన్–స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ డాక్టర్ దీపాంకర్ రాయ్,విభాగాధిపతి డాక్టర్ భాస్కరన్,అసిస్టెంట్ డైరెక్టర్–ఇండస్ట్రీ రిలేషన్స్ డాక్టర్ పి.ఎమ్ బాలాజీ,కో–ఆర్డినేటర్స్ డాక్టర్ గజేందిరన్,డాక్టర్ ఏ.పృథ్వీ దీప్,అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

## - డిఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజ్యలక్ష్మి





వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ: మహిళలు వ్యాపార వేత్తలుగా తయారై ఆర్థికాభివృద్ధి సాధించాలని డిఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజ్యలక్ష్మి కోరారు. బుధవారం స్థానిక శ్రీశక్తి భవన్ లో డ్వాక్రా సంఘాల 2026–27 వార్షిక రుణ జీవనోపాదుల ప్రణాళికపై గ్రామ సమాఖ్య పదాధికారులకు, విఓఏ, ఈనారీ సిఆర్పి లకు మండల స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2026–27 ఆర్థిక ఏడాదికి ప్రతి స్వయం సహాయక సంఘాల సభ్యులకు, ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలకు నిధుల లభ్యత, ప్రభుత్వ పథకాల అనుసంధానంపై అవగాహన కల్పించారు. సామాజిక పెట్టుబడి నిధి బ్యాంక్ లింకేజీ రుణాలు, స్త్రీనిధి రుణాలు ఉన్నతి నిధులు పిఎంఇజిపి, పిఎంఎఫ్ఎం నిధులను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలన్నారు.

అలాగే డ్వాక్రా సంఘాల సభ్యుల్లో ఒక పారిశ్రామిక వేత్తను తయారు చేయడమే లక్ష్యంగా మెరుగైన జీవనోపాదులను ఎంపిక చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం వెంకటేశ్వర రావు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు రామలింగయ్య, అనిల్ కుమార్, జయలక్ష్మీ, సదాశివుడు, బాబు, రెడ్డయ్య, ప్రసాద్, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# పండ్ల సమస్యను అతి తక్కువ సమయంలో తగ్గించబడును డాక్టర్ పఠాన్

రైల్వే కోడూరు (ప్రజా సీమ) :తిరుపతిజిల్లా రైల్వేకోడూరు స్థానిక పోస్ట్ ఆఫీస్ ఎదురుగా రాఘవ చిన్న పిల్లల ఆసుపత్రి పక్కన షైన్ హాస్పిటల్ ఏర్పాటు చేయడం జరిగినది నా పేరు డాక్టర్ పఠాన్ అఫ్రీన్ వీడియోస్ కాస్మెటిక్ డెంటల్ సర్జన్ వైద్యనిపులు పఠాన్ ఆఫ్రిన్ డెంటల్ సర్జన్ ఎటువంటి సమస్యనైనా సమర్థవంతంగా చేయడంలో ఆమెకు మించిన వారు లేరు.

# మాతమ్మ ఆలయం లో విరాళం ఇచ్చిన బిల్డర్ పందేటి గణేష్ రాజు



రైల్వేకోడూరు (ప్రజా సీమ) : తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం చిట్వేలి మండలం సీఎం రాచపల్లిలో నివాసముండు బెంగళూరులో ప్రముఖ బిల్డర్ పందేటి గణేష్ రాజుకి కృతజ్ఞతలు తెలియజేసిన అయ్యవారిపల్లి గ్రామస్తులు రైల్వేకోడూరు: విపిఆర్ కండ్రిగ అయ్యవారిపల్లి అరుంధతివాడ గ్రామం నందు మాతమ్మ ఆలయ పునఃనిర్మాణం సందర్భంగా గ్రామస్తుల ఆబిష్టి వేరకు ఏర్పాటు చేయడం జరిగింది 50, 116/-రూపాయలు సహాయం చేసిన అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ తమ గుడి నిర్మాణానికి సహకరించిన సీఎం రాచపల్లి వాస్తవ్యులు బెంగళూరులో ప్రముఖ బిల్డర్ పందేటి గణేష్ రాజుకి కృతజ్ఞతలు తెలియజేస్తూ అయ్యవారిపల్లి గ్రామస్తులు, యువకులు హర్షం వ్యక్తం చేసారు.

# జ్యోతి గ్రామంలో రీ సర్వే ప్రోగ్రాం ప్రారంభం

**- టిడిపి రాష్ట్ర కార్యదర్శి, శనివారపు మోహన్ రెడ్డి**



సిద్ధవటం ( ప్రజా సీమ) : సిద్ధవటం మండలం జ్యోతి గ్రామంలో బుధవారం ఉదయం రీ సర్వే ఐదో విడత ప్రోగ్రాంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శనివారపు మోహన్ రెడ్డి మరియు మండల విలేజ్ సర్వేయర్లు రైతులు పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా శనివారపు మోహన్ రెడ్డి మాట్లాడుతూ జ్యోతి గ్రామంలో ఐదో విడత రీ సర్వే ప్రోగ్రాం చేయడం చాలా సంతోషంగా ఉందని రైతులకు వారి యొక్క భూమిని రీసర్వే చేసి భూమి యొక్క హద్దులు ఏర్పాటు చేయడం జరుగుతుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో వీఆర్వో, మండల సర్వే, విలేజ్ సర్వే, రైతులు తదితరులు పాల్గొన్నారు

# ఇంటర్ ఫలితాలలో ప్రతిభ చాటిన: రమ్య సాయి



పుల్లంపేట మేజర్ న్యూస్: ఇంటర్మీడియట్ ఫలితాలు వెలువడిన వేళ పుల్లంపేట మండలానికి చెందిన విద్యార్థిని మూరి రమ్య సాయి బైపీసీ విభాగంలో 455 మార్కుల కు గాను 450 మార్కులు సాధించి తిరుపతిలోని మెరిటస్ అకాడమీ జూనియర్ కాలేజీలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుని ప్రతిభ చాటింది.సాధారణ కుటుంబం నుంచి వచ్చిన రమ్య సాయి కృషి, పట్టుదలతో ఈ విజయాన్ని సాధించిందని ఆమె తల్లిదండ్రులు మూరి శంకర్ రెడ్డి, మూరి మీనా కుమారి ఆనందం వ్యక్తం చేశారు. తమ కుమార్తె సాధించిన ఈ ఫలితం కుటుంబానికి గర్వకారణమని పేర్కొన్నారు. ఈ విజయానికి సహకరించిన కాలేజీ యాజమాన్యం, అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు. విజయానందంలో ఉన్న రమ్య సాయి మాట్లాడుతూ, "తల్లిదండ్రుల ప్రోత్సాహం, గురువుల మార్గదర్శకతే నాకు బలంగా నిలిచాయి. భవిష్యత్తులో ఇంకా కష్టపడి మరింత ఉన్నత లక్ష్యాలను సాధిస్తాను" అని విశ్వాసం వ్యక్తం చేసింది. ఉన్నత విద్యలో రాణించి మంచి స్థానం సంపాదించడమే తన లక్ష్యమని తెలిపింది. ఈ సందర్భంగా పుల్లంపేట ప్రాంత ప్రజలు, విద్యార్థులు రమ్య సాయి సాధించిన విజయంపై హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు అభినందనలు తెలిపారు. ఈ విజయం మరిన్ని విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# పుల్లంపేటలో జనగణన (సెన్సెస్) ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహణ




పుల్లంపేట ప్రజాసీమ న్యూస్: తిరుపతి జిల్లా పుల్లంపేట మండల ప్రజా పరిషత్ సభాభవనంలో సెన్సస్‌కు సంబంధించి సూపర్వైజర్లు, ఎన్రోల్మెంట్ అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మాట్లాడుతూ, సెన్సస్ ప్రక్రియను క్రమపద్ధతిలో, పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి ఇంటి వివరాలను ఖచ్చితంగా నమోదు చేయడం అత్యంత ముఖ్యమని, ఎలాంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్తగా పని చేయాలని అధికారులకు మార్గనిర్దేశం చేశారు. ఎంపీడీవో జయశ్రీ మాట్లాడుతూ, సెన్సస్ ట్రైనింగ్ ద్వారా సూపర్వైజర్లు మరియు ఎన్రోల్మెంట్ అధికారులు తమ బాధ్యతలను సమర్థంగా నిర్వహించగలరని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ ప్రతి కుటుంబానికి చేరుకుని సమగ్ర సమాచారం సేకరించాలని సూచించారు. సెన్సస్ అనేది దేశ అభివృద్ధికి కీలకమైన ప్రక్రియ అని, దీనివల్ల ప్రభుత్వ పథకాలు ప్రజలకు సమర్థవంతంగా చేరేలా చేయవచ్చని తెలిపారు. అందువల్ల ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి సెన్సస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులు పిలుపునిచ్చారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఆర్ ఐ రాజశేఖర్ మండల సర్వేయర్ ఓబయ్య మండలంలోని సూపర్వైజర్లు, ఎన్రోల్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# జిలాని భాష ఆధ్వర్యంలో కలకడలో చలివేంద్రం ఏర్పాటు



కలకడ,(ప్రజా సీమ) : అన్నమయ్య జిల్లా కలకడ మండలం, కలకడ గ్రామపంచాయతీ పరిధిలోని బస్టాండ్ ప్రాంతంలో ఈరోజు చలివేంద్రం ఏర్పాటు చేశారు. తీవ్ర ఎండలను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక టిడిపి నాయకుడు జిలాని భాష ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డీడీఓ, ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి పాల్గొని చలివేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు కూడా పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, వేసవికాలంలో ప్రజలకు తాగునీటి అవసరం అధికంగా ఉంటుందని, ఇలాంటి చలివేంద్రాల ఏర్పాటు ద్వారా ప్రయాణికులు, స్థానిక ప్రజలకు ఎంతో ఉపశమనం కలుగుతుందని తెలిపారు. ముఖ్యంగా బస్టాండ్ ప్రాంతంలో రోజూ రాకపోకలు ఎక్కువగా ఉండటంతో ఈ చలివేంద్రం ద్వారా అనేక మంది ప్రయాణికులు ప్రయోజనం పొందుతారని పేర్కొన్నారు. టిడిపి నాయకుడు జిలాని భాష మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైన సేవలు అందించడం తమ బాధ్యతగా భావించి ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని చెప్పారు. స్థానిక ప్రజలు చలివేంద్రం ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేస్తూ, వేసవిలో ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు తాగునీటి సౌకర్యం అందించడం పట్ల నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఇంటర్ ఫలితాల్లో శ్రీ చైతన్య పూర్వ విద్యార్థుల ప్రతిభ

**- కరస్పాండెంట్ బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి**




వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ: ఇంటర్ పరీక్షల ఫలితాల్లో స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు ప్రతిభను చాటుకున్నారని కరస్పాండెంట్ బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి వెల్లడించారు. ప్రథమ సంవత్సరం ఫలితాల్లో జీ. సాయినాధ్ (465), పి.గురుభావన(465), సాయి సరత్(463), బాబురెడ్డి(463), లిఖిత(462), దీక్షిత(461), ఉదయ్ అర్జున్(460) మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎన్.ప్రశాంత్(988), వినయ్(987), చెన్నకేశవరెడ్డి(986), పద్మేశ్(984), తహసీన్(982), లోకేశ్వర్ రెడ్డి(980) మార్కులు సాధించారు. తమ పూర్వ విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. అలాగే విధ్యార్థులు తమ భవిష్యత్ లక్ష్యాలను చేరేందుకు ఈ విజయాన్ని ప్రేరణగా మార్చుకోవాలని ఆకాంక్షించారు.

# తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా పచ్చిపాల తులసి

**- శుభాకాంక్షలు తెలిపిన పార్టీ నాయకులు,కార్యకర్తలు**

మదనపల్లె (ప్రజా సీమ) : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లి పట్టణానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు,విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారి సతీమణి పచ్చిపాల తులసి నియమితులయ్యారు.ఈ మేరకు పార్టీ అధిష్టానం బుధవారం నియామకపు ఉత్తర్వులు జారీ చేసింది.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి పచ్చిపాల తులసి,రామకృష్ణ ఆచారిలు విశేషమైన సేవలు అందిస్తున్నారన్నారు.కౌన్సిలరుగా మూడు పర్యాయాలు తులసి ప్రజలకు స్వార్థమైన సేవలు అందించారని కొనియాడారు.వారి సేవలను గుర్తించి పార్టీ అధిష్టానం రాష్ట్ర కార్యదర్శిగా నియమించడం శుభసూచకమన్నారు.భవిష్యత్తులో వారు మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.అనంతరం పచ్చిపాల తులసి రామకృష్ణ ఆచారి మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర కార్యదర్శి పదవి అప్పగించడం ఆనందంగా ఉందన్నారు.తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని,పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా పనిచేస్తానని స్పష్టం చేశారు.తనకు ఈ బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,ఐటీ మంత్రి నారా లోకేష్ బాబు,రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు,మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఇతర పార్టీ ప్రముఖులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.







# నూతన అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

రైల్వేకోడూరు (ప్రజా సీమ) : తెలుగుదేశం పార్టీ రైల్వే కోడూరు నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి అదేవిధంగా రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ ఆధ్వర్యంలో స్థానిక కోడూరు మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా నూతన అన్న క్యాంటీన్ ప్రారంభించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి అదేవిధంగా పెద్ద ఎత్తున కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోహన్ రెడ్డిని సన్మానించిన టిడిపి నేతలు





సిద్ధవటం ప్రజాసీమ : తెలుగుదేశం పార్టీ మండల మాజీ అధ్యక్షులు శనివారం మోహన్ రెడ్డి కి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర స్థాయి కార్యదర్శి నియామకంపై బుధవారం రాత్రి ఆయన స్వగృహంలో మండల టిడిపి నేతలు ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి శనివారపు మోహన్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ విజయం కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు తప్పకుండా గుర్తింపు లభిస్తుందని రాష్ట్ర కార్యదర్శిగా నా బాధ్యతను పూర్తిగా పార్టీ విజయం కోసం కష్టపడతానని తెలిపారు అనంతరం మోహన్ రెడ్డిని ఘనంగా సన్మానించి శాలువా సత్కరించి పూలమాలవేసి మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షులు, దశరథ నాయుడు, రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి కాడే శ్రీనివాసులు నాయుడు, నిత్య పూజేశ్వర ఆలయ చైర్మన్ రాజేంద్రప్రసాద్ మాజీ ఎంపీపీ నరసింహారెడ్డి మల్లు విజయ భాస్కర్ రెడ్డి, పిచ్చిరెడ్డి, యువ నాయకులు తుర్ర ప్రతాప్ నాయుడు సునీల్ కుమార్ రెడ్డి, రామ్మూర్తి రెడ్డి సుబ్బరాయుడు, వెంకట సుబ్బారెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

PRGI Regd. No : APTEL/26/A0819
నేటిపత్రిక
ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక



# పేదల ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్

## - 5 రూపాయలకే నాణ్యమైన భోజనం

## - నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభం



పీలేరు,(ప్రజా సీమ) :నిరుపేదలు,కూలీలు, కార్మికులు, అనర్తుల, ఆకలి తీర్చడానికి ఆహారం అందించాలనే ఉద్దేశంతో అన్నా క్యాంటీన్ లు పేదల కడుపు నింపడానికి ఎంతో ఉపయోగ పడతాయని తెలుగుదేశం పార్టీ పీలేరు నియోజకవర్గ శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణం వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో 61లక్షల వ్యయంతో నిర్మించిన అన్నా క్యాంటీన్ నూతన భవనాన్ని ప్రజా ప్రతినిధులు , కూటమి శ్రేణులు, తెలుగుదేశం పార్టీ అభిమానులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం పేదలకు ఐదు రూపాయలకే నాణ్యమైన భోజనం అందిస్తూ వారి ఆకలి తీర్చడానికి రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లు ప్రారంభించ బడ్డాయని ఆయన తెలిపారు. రుచికరమైన అల్పాహారం భోజనం నామమాత్రపు ధరకే వీటిని అందించడం పేద వర్గాల ఆకలి తీర్చడం వారి కడుపు నింపడమే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. నిరుపేదలు నిరాశ్రయులు మాత్రమే కాకుండా మధ్యతరగతి ఉన్నతాదాయ వర్గాల వారు కూడా అన్న క్యాంటీన్ భోజనం పై ఆసక్తి చూపే విధంగా నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని అన్నా క్యాంటీన్ ద్వారా ఆహారం అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. తెలుగుదేశం పార్టీ స్థాపకులు దివంగత నందమూరి తారక రామారావు పేదల కడుపు నింపడానికి రెండు రూపాయల కిలో బియ్యం స్ఫూర్తితో ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టి అన్నా క్యాంటీన్ ఐదు రూపాయల రాయితీ ధరకే భోజనం అందించి రూపొందించారని అన్నారు. పట్టణాల్లో రోజూ లక్షల మంది పేదల ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్ లు ఇప్పుడు గ్రామీణ ప్రాంతంలోనూ అందుబాటుకు రానున్నాయని, నేడు రాష్ట్రవ్యాప్తంగా చంద్రబాబు నాయుడు 62 అన్నా క్యాంటీన్లో వర్చువల్ విధానంలో ప్రారంభించినట్లు తెలిపారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సి బిలిటీ (సి ఎస్ ఆర్)కింద వివిధ సంస్థల నుంచి విరాళాలు సేకరించి ఇందుకోసం అన్నా క్యాంటీన్ పేరుతో చారిటబుల్ ట్రస్ట్ ను ఏర్పాటు చేసి ఆదాయం పనులు కేంద్రం కార్పొరేట్ వారి భాగాల నుంచి అనుమతులు లభించినట్లు కూడా తెలిపారు. ఈ కార్యక్రమంలో పీలేరు నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్లు, మండల, పట్టణ, గ్రామ అధ్యక్ష కార్యదర్శులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళలు, నల్లారి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చట్టాలపై చెర్లోపల్లి గ్రామంలో అవగాహన కార్యక్రమం



రాజంపేట (ప్రజా సీమ) రాజంపేట మండలం చెర్లపల్లి గ్రామంలో చట్టాలపై ప్రజలకు మున్నూరు పోలీసులు అవగాహన సమావేశం నిర్వహించారు. బుధవారం మన్నూరు సీఐ మరియు సిబ్బంది కలిసి మన్నూరు యూజీ పోలీస్ స్టేషన్ పరిధిలోని చెర్లపల్లి గ్రామం కు వెళ్లి గ్రామస్తులతో అవగాహన సమావేశం నిర్వహించారు .ఈ సమావేశంలో ఆస్తి సంబంధిత నేరాలు (దొంగతనం, ఇంటి చోరీలు, మోసాలు మొదలైనవి) గురించి వివరంగా తెలియజేసారు . అలాగే జూదం, అక్రమ మద్యం విక్రయం మరియు ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలు గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించామరు . గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని, తమ ఆస్తులను రక్షించుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు .అదనంగా, శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం ఎంత ముఖ్యమో వివరించి, ఎమర్జెన్సీ సేవలను వినియోగించుకోవాలని మరియు ఎటువంటి భయం లేకుండా పోలీసులను సంప్రదించాలని ప్రోత్సహించారు .గ్రామస్తులు సానుకూలంగా స్పందించి, పోలీస్ శాఖకు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

# ఇంటర్ ఫలితాల్లో శ్రీ కృష్ణారెడ్డి సిద్ధార్థ విద్యార్థుల విజయకేతనం

## - విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్ ఎన్.కృష్ణారెడ్డి



మదనపల్లె (ప్రజా సీమ) : ఏపీ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ వారిచే బుధవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ప్రథమ,ద్వితీయ సంవత్సర ఫలితాలలో పట్టణంలోని శ్రీకృష్ణారెడ్డి సిద్ధార్థ,శ్రీపద్మావతి జూనియర్ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేసినట్లు ప్రిన్సిపల్ ఎన్.కృష్ణారెడ్డి పేర్కొన్నారు. కళాశాల ఆవరణంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిసి విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో 470 మార్కులకుగాను ఎన్.విశ్వనాథ్ 466 మార్కులు,పి.ప్రభు కుమార్,ఎం.వినయ స్మృతి,కే.కీర్తి,ఎ.చెశ్విత,పి .లక్ష్మీప్రియలు 465 మార్కులతో నిలువగా వీరితో కలిపి మొత్తం 21 మంది 460పైగా మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారన్నారు. అదేవిధంగా బైపిసిలో 455 ఎ.తేజ శ్రీ 450,కె.ఎస్.ఎం సాదిక్ హుస్సేన్ 448,పి.కుబ్ర 448 మార్కులు సాధించగా,ఎంఈసిలో 500 మార్కులకుగాను కె.సరిత 493,కె.రెడ్డి వర్షిత 479,ఎం.హర్షిత 465 మార్కులు మరియు సిఈసిలో 500 మార్కులకుగాను ఎం.నవ్యశ్రీ 473,ఎస్.శేఖర్ రాజు 459 మార్కులతో ప్రతిభ కనబరిచారు. ఇకపోతే ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో డి.భరత్ కుమార్ రెడ్డి 1000 మార్కులకుగాను 984,యు.మధురాణి 983,డి.రుచిత 981,కె.హాసిని 980,ఎస్. ఎం.అప్సాన్ 980,రెడ్డి వాసవి 980 మార్కులు సాధించారన్నారు. బైపిసిలో 1000 మార్కులకుగాను ఏ.ఎస్.అమీన్ 979,సీఈసీలో పి.ప్రియా 966,ఎంఇసిలో 886 మార్కులతో అసాధారణ ఫలితాలు సాధించారని ప్రశంసించారు. ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది మా కళాశాల విద్యార్థులు అద్వితీయమైన ఫలితాలు సాధించడం గర్వకారణమన్నారు. నాణ్యమైన విద్య,విద్యార్థుల క్రమశిక్షణే మా విజయ రహస్యమన్నారు. ఇంత గొప్ప విజయాన్ని అందించిన విద్యార్థులు,కృషి చేసిన అధ్యాపకులు మరియు తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాలు సాధనే లక్ష్యంగా పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు.

# అక్రమ మద్యం అమ్ముతున్న ఇద్దరు అరెస్ట్



రాజంపేట (ప్రజా సీమ): బుధవారం జిల్లా ఎస్పీ షెల్కె నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు రాజంపేట ఏఎస్పీ మనోజ్ రామ్నాథ్ హెగ్డే ఐపీఎస్ పర్యవేక్షణలో రాజంపేట పోలిస్టేషన్ సి ఐ నాగార్జున మరియు వారి సిబ్బంది రాజంపేట బైపాస్ రోడ్డు వద్ద ఉస్మాన్ నగర్ సమీపంలో అక్రమ మద్యం అమ్ముతున్న ఇద్దరు వ్యక్తులు బోయ బీమా రాముడు,చిన్న వీరన్నలను వేరు వేరు చోట్ల అరెస్ట్ చేసి వారి వద్ద నుండి మొత్తం 81 బాటిల్లను స్వాధీన పరచుకొని కేసు నమోదు చేసినట్లు సి ఐ నాగార్జున తెలిపారు.

# జిల్లా జి ఎస్ డబ్ల్యూ ఎస్ అధికారి లక్ష్మీపతి ఆధ్వర్యంలో జనాభా లెక్కల శిక్షణ




కలకడ ,(ప్రజా సీమ) : అన్నమయ్య జిల్లా కలకడ మండలంలోని మోడల్ స్కూల్లో జనాభా లెక్కల సేకరణకు సంబంధించిన శిక్షణ కార్యక్రమం జిల్లా జి ఎస్ డబ్ల్యూ ఎస్ అధికారి లక్ష్మీపతి ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ శిక్షణ 13-04-2026 నుండి 15-04-2026 వరకు మూడు రోజుల పాటు జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్యూమరేటర్లు (లెక్కలు సేకరించే సిబ్బంది) మరియు సూపర్వైజర్లు పాల్గొన్నారు. తహసీల్దారు గారు, ఎంపీడీవో భాను ప్రసాద్ గారు, మాస్టర్ ట్రైనర్లు కూడా హాజరై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా అధికారి లక్ష్మీపతి మాట్లాడుతూ జనాభా లెక్కలు ప్రభుత్వానికి చాలా ముఖ్యమని తెలిపారు. ఈ లెక్కల ఆధారంగా ప్రజలకు అవసరమైన పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తారని వివరించారు. కాబట్టి లెక్కలు సేకరించే సమయంలో ప్రతి వివరాన్ని జాగ్రత్తగా, తప్పులు లేకుండా నమోదు చేయాలని సూచించారు. అలాగే “సెల్ఫ్ ఎన్యూమరేషన్” విధానం గురించి వివరించి, ప్రజలు స్వయంగా తమ వివరాలను నమోదు చేసుకునే విధానాన్ని సులభంగా అర్థమయ్యేలా చెప్పారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా ఎన్యూమరేటర్లు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అవగాహన పొందినట్లు అధికారులు తెలిపారు.

# ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన చెర్రీస్ జూనియర్ కాలేజీ













రాజంపేట (ప్రజా సీమ) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బుధవారం వెలువరించిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో రాజంపేట పట్టణంలోని చెర్రీస్ జూనియర్ కళాశాల విద్యార్థులు 90% ఉత్తీర్ణత సాధించి ప్రభంజనం సృష్టించారు. ఎంపీసీ జూనియర్ విభాగంలో 470 మార్కులకుగాను వి సాయి ప్రసాద్ రెడ్డి 464, కె కార్తీక 463,ఎస్ యునస్ 462,ఎస్ జెబ తన్వీర్ 461 మార్కులు సాధించారు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా కాలేజీ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ విజయం వెనుక విద్యార్థుల కఠోర శ్రమ, అధ్యాపకుల కృషి ఎంతో దాగి ఉందని ప్రశంసించారు.

# టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా శనివారపు మోహన్ రెడ్డి



సిద్ధవటం( ప్రజా సీమ) : రాజంపేట నియోజకవర్గం సిద్ధవటం మండల టీడీపీ నేత శనివారపు మోహన్ రెడ్డి ని రాష్ట్ర టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గా నియామకం చేసిన అధిష్టానం పదవి రావడానికి కృషి చేసిన నాయకులుకు కార్యకర్తలు కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యువనేత లోకేష్ గారికి కృతజ్ఞతలు తెలిపిన శనివారపు మోహన్ రెడ్డి, మోహన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన రాజంపేట నియోజకవర్గ టీడీపీ నేతలు. నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున అభినందనలు తెలిపారు

# వైకాపా నాయకుడి ఇంట వికసించిన విద్యాకుసుమం

## - బైపిసిలో ఎన్.జీహాన్ రిస్తికాకు 949 మార్కులు

## - అభినందించిన పార్టీ నాయకులు,కార్యకర్తలు



మదనపల్లె (ప్రజా సీమ) : అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లి పట్టణానికి చెందిన వైసిపి నాయకుడి ఇంట విద్యా కుసుమం వికసించింది. పట్టణంలోని ఆంజనేయ స్వామి గుడి వీధిలో నివాసముంటున్న ఎన్.ఖాదర్ వలి,ఎన్.నగీనా దంపతుల కుమార్తె ఎన్.జీహాన్ రిస్తికా విజయవాడలోని చైతన్య కళాశాలలో ఇంటర్ బైపిసి పూర్తిచేసింది. బుధవారం ఏపీ ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ -2026 ఫలితాల్లో బైపీసి విభాగంలో 1000 మార్కులగాను ఎన్.జీహాన్ రిస్తికా 949 మార్కులు సాధించి సత్తా చాటింది. దీంతో విద్యార్థిని రిస్తికాను ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,వైకాపా మదనపల్లి సమన్వయకర్త నిస్సార్ అహ్మద్,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి,వైసీపీ రాజంపేట పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి లియాఖత్ అలీ,మిద్దింటి కిశోర్ తదితరులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రిస్తికా తండ్రి ఖాదర వలి సేల్స్ మేనేజరుగా విధులు నిర్వహిస్తూ,వైఎస్ఆర్సిపి జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా సేవలు చేస్తున్నారన్నారు. అటువంటి సాధారణ కుటుంబంలో జన్మించిన రిస్తికా పట్టుదలతో చదివి ఇంటర్మీడియట్ ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో ఈ విద్యార్థిని మరింత బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తద్వారా తల్లిదండ్రులకు మదనపల్లి పట్టణానికి మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థిని తల్లిదండ్రులు ఎన్.జీహాన్ రిస్తికా చిన్నతనం నుండే చదువుల పట్ల ఎంతో ఆశక్తి చూపేదన్నారు.

PRGI Regd. No : APTEL/26/A0819
ప్రజాసీమ
జాతీయ తెలుగు దినపత్రిక



# దివ్యాంగుల శక్తికి ప్రభుత్వం అండగా ఉంటుంది

- దివ్యాంగుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రతి తెదేపా సైనికుడు సిద్ధంగా ఉన్నారు
- మీ ఇంటి వద్ద నుండే కబురంపిన సమస్య పరిష్కరిస్తాం
- దివ్యాంగుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం
- తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు
- దివ్యాంగులకు ఉచిత బస్సు పాసులను పంపిణీ చేసిన చమర్తి జగన్ మోహన్ రాజు






వీరబల్లి,(ప్రజా సీమ) :దివ్యాంగుల శక్తికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, దివ్యాంగుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రతి తెదేపా సైనికుడు ఎల్లప్పుడూ వారికి తోడుగా ఉంటారని, ఇంటి వద్ద నుండి కబురంపిన మీ సమస్యలు పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నామని రాజంపేట టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. దివ్యాంగుల సంక్షేమమే ధ్యేయంగా 40 శాతం వైకల్యం ఉన్నవారికి ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకారం చుట్టారని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. బుధవారం నాడు వీరబల్లె మండలం నందు పర్యటిస్తూ దివ్యాంగ శక్తి ఉచిత బస్సు పాసుల పంపిణీ కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్చార్జ శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు ముఖ్యఅతిథిగా విచ్చేసి అనంతరం బస్సు పాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ చంద్రబాబు సారథ్యంలో వైకల్యం తీవ్రతను బట్టి దివ్యాంగుల పెన్షన్ 6000 నుండి 15,000 పెంచి వారికి ఆర్థిక భరోసా కల్పిస్తున్నట్లు జగన్ మోహన్ రాజు తెలియజేశారు.

ఆంధ్ర రాష్ట్రానికి చంద్రబాబు లాంటి నాయకుడు ఉండడం గర్వకారణమని, పేదరికం లేనటువంటి సమాజ నిర్మాణమే చంద్రబాబు ప్రధాన లక్ష్యమన్నారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగశక్తి ఉచిత బస్సు పాసుల పంపిణీ పై, అసత్య ఆరోపణలు చేస్తున్న చమర్తి ఖండించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇది మంచి ప్రభుత్వం సుపరిపాలన ఇచ్చే ప్రభుత్వమని, ఈ ప్రభుత్వ ఫలాలు ప్రతి ఒక్కరికి అందాలన్నదే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని జగన్ మోహన్ రాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, దివ్యాంగులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ ఫలితాల్లో చరిత్ర సృష్టించిన నారాయణ

- విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్, యాజమాన్యం



మదనపల్లె (ప్రజా సీమ) : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలలో మదనపల్లి పట్టణంలోని నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థులు చరిత్ర సృష్టించారు. ఇందులో భాగంగా రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో కలిసి కళాశాల ఆవరణంలో ప్రిన్సిపాల్ పి. సురేష్ ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పరీక్షలకు హాజరైన విద్యార్థులలో 94 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఇందులో మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో 470 మార్కులకుగాను ముని జస్వంత్, మహల్ ఐయాదులు 465 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచారన్నారు. అలాగే బైపిసి విభాగంలో 455 మార్కులకుగాను బి. హర్షిత 446 మార్కులు సాధించి సత్తా చాటిందన్నారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకుగాను కె. మోక్షజ్ఞ కుమార్ 989 మార్కులతో పట్టణంలో రెండో స్థానంలో నిలిచాడన్నారు. అదేవిధంగా మొదటి సంవత్సరంలో మొత్తం 132 మంది విద్యార్థులు 400కుపైగా మార్కులు సాధించడం తమ కళాశాలకే గర్వకారణమన్నారు. డీజీఎం కొండలరావు పర్యవేక్షణలో ప్రతి ఏడాది తమ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నారని ఆయన వెల్లడించారు. ఉత్తమ ఫలితాల సాధనలో భాగస్వాములైన విద్యార్థులు, అధ్యాపకులు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. భవిష్యత్తులో మరిన్ని మెరుగైన ఫలితాలు సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆయన స్పష్టం చేశారు.

# పేదల ఆకలి తీర్చడం కోసం చంద్రన్న అన్నా క్యాంటీన్‌లు ఏర్పాటు

సింగరాయకొండ, ఏప్రిల్ 15 : పేదల ఆకలి తీర్చడం కోసం చంద్రన్న అన్నా క్యాంటీన్ లను ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పేర్కొన్నారు. బుధవారం సింగరాయకొండ లో అన్నా క్యాంటీన్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేదవాడికి పట్టెడన్నం పెట్టడం కంటే మించిన ఆనందం ఏముందన్న.. అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో సీఎం చంద్రబాబు అన్న క్యాంటీన్లు ప్రారంభించారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసి రూ. 5 కే పేదల ఆకలి తీర్చుతున్నామని మంత్రి చెప్పారు. రాష్ట్రంలో మొదటి విడతగా పట్టణ ప్రాంతాల్లో 207, నేడు రెండో విడతగా గ్రామీణ ప్రాంతాల్లో 62 అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తున్నామన్నారు. అన్న క్యాంటీన్ల ద్వారా ప్రతి రోజు 2.20 లక్షల మంది పేదల ఆకలి తీర్చుతున్నామని ఇదొక చరిత్ర అని, ఇటువంటి గొప్ప కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి మంత్రి ధన్యవాదాలు చెప్పారు. ఈ ప్రాంతానికి అన్నా క్యాంటీన్ ఏడు సంవత్సరాలు కల అని ఆయన అన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఈరోజు యర్రగొండపాలెం, దర్శి, సింగరాయకొండ లో మధ్యాహ్న భోజనం తో ప్రారంభించుకున్నాం . ఈ క్యాంటీన్ ద్వారా ఉదయం 5 రూపాయలకే టిఫిన్, మధ్యాహ్నం 5 రూపాయలకే భోజనం , పట్టణ ప్రాంతాల్లో రాత్రి కూడా పెడుతున్నారని , గ్రామీణ ప్రాంతాల్లో కూడా అవసరం ఉంటే పెట్టడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు. సింగరాయకొండ లో 3 కోట్లతో రోడ్డు వెడల్పు చేస్తున్నామన్నారు. సింగరాయకొండ సెంటర్లో ఎలక్ట్రికల్ స్తంభాలు పెట్టి రెండు వైపుల లైట్లు వేస్తామన్నారు. వ్యవసాయ సహకార సంఘం కనుమల్ల వారి ఆధ్వర్యంలో సూపర్ బజార్ ను కట్టబోతున్నాం అని మంత్రి తెలిపారు. అవసరాన్ని బట్టి ఇంకో రెండు కూడా తెస్తామన్నారు. తక్కువ ఖర్చుతో నాణ్యమైన సరుకులు ఇస్తామన్నారు. ప్రభుత్వం మహిళా సాధికారత , ప్రజా సంక్షేమం కోసం కట్టుబడి ఉ ఒందన్నారు. ఇనామ్ భూములకోసం ప్రభుత్వం కమిటీ వేసిందని త్వరలో దానిని కూడా పరిష్కరిస్తామన్నారు. ఎండల తీవ్రతను దృషిలో పెట్టుకుని పిల్లలు, వృద్ధులు అనవసరంగా బయట తిరగ వద్దని చెప్పారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. అనంతరం ప్రజలతో కలిసి అన్న క్యాంటీన్లో మంత్రి భోజనం చేశారు.

# పీలేరు శ్రీనాధపురం కాలనీలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు




పీలేరు(ప్రజా సీమ) : పీలేరు పట్టణంలోని శ్రీనాధపురం కాలనీలో శ్రీరామనవమి పండుగను రేపు ఉదయం అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. స్థానికుల ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఈ వేడుకలు భక్తి శ్రద్ధలతో కొనసాగనున్నాయి. ఈ సందర్భంగా శ్రీరామునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, భజనలు నిర్వహించనున్నారు. భక్తులకు అన్నదానం కార్యక్రమం కూడా ఏర్పాటు చేసినట్లు సమాచారం. ఉదయం నుంచే భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పండుగను ఘనంగా జరుపుకునేందుకు సిద్ధమవుతున్నారు. కాలనీ మొత్తం పండుగ వాతావరణంతో కళకళలాడుతోంది. రంగురంగుల తోరణాలు, విద్యుత్ అలంకరణలతో దేవాలయం పరిసరాలు అందంగా ముస్తాబయ్యాయి. స్థానికులు కలిసి వేడుకలను విజయవంతం చేసేందుకు శ్రమిస్తున్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై శ్రీరాముని ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు కోరుతున్నారు.

# మూడవసారి తెలుగు మహిళ అధ్యక్షురాలిగా పసుపులేటి రేణుక



(ప్రజా సీమ)ఏప్రిల్ 15 మైలవరం : మైలవరం మండల తెలుగు మహిళ అధ్యక్షురాలిగా మూడవసారి పసుపులేటి రేణుక నియమితులయ్యారు. మంగళవారం చంద్రాల గ్రామంలో జరిగిన టీడీపీ మండల సమావేశంలో ప్రకటించారు. అన్న నందమూరి తారకరామారావుపై అభిమానంతో ఆమె కుటుంబం పార్టీ ఆవిర్భావం నుంచి టీడీపీ లోనే ఉన్నారు తెలుగుదేశం పార్టీ రెండు సార్లు వార్డు మెంబర్ గా ఒకసారి ఎంపీటీసీగా పార్టీ అవకాశం కల్పించింది. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న రేణుక కు స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ తెలుగు మహిళ అధ్యక్షురాలిగా నియమించారు. ఈ సందర్భంగా రేణుక మాట్లాడుతూ తమ కుటుంబం మొదటి నుంచి టీడీపీలో కొనసాగుతూ సేవలందిస్తుందని చెప్పారు. తన సేవలను, నిబద్ధతను గుర్తించి పదవి కట్టబెట్టడం సంతోషంగా ఉందన్నారు. మండలంలో తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్తానని ఆమె అన్నారు. తనపై నమ్మకంతో పదవి అప్పగించిన ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ కు, స్థానిక నాయకులకు రేణుక కృతజ్ఞతలు తెలిపారు.

# అన్న క్యాంటీన్ కు లక్ష విరాళం అందించిన తెలుగు తమ్ములు



(ప్రజా సీమ)ఏప్రిల్ 15 మైలవరం: మైలవరం లో ప్రారంభించిన అన్న క్యాంటీన్ కు లక్ష రూపాయలు విరాళం అందించిన చెవుటూరు సొసైటీ అధ్యక్షులు ఈమని మురళి చిన్న నందిగామ సర్పంచ్ దనేకుల శ్రీకాంత్ కుంటముక్కల సొసైటీ అధ్యక్షులు సుఖవాసి శ్రీహరి చిన్న నందిగామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వెంకట్రావ్ లను అభినందించిన శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్

# మార్కాపురం గౌతమి విద్యార్థుల విజయ దుందుభి




మార్కాపురం, ఏప్రియల్ 15 : వెలువడిన ప్రధమ ఇంటర్ ఫలితాల్లో మార్కాపురం గౌతమీ విద్యార్థుల విజయదుందిబి సాధారణమైన విద్యార్థులతో అసాధారణమైన ఫలితాలు కేవలం గౌతమి కే సాధ్యం. మా ఆణిముత్యాలు బైపిసి తలపాటి అభినయ 450/455 మార్కులు తో జిల్లా ఫస్ట్ సాధించడం జరిగింది .అలాగే దొర వెంకట కళ్యాణ్ 449 /455 మార్కులతో జిల్లా రెండో స్థానంలో నిలవడం జరిగింది .అలాగే ఎంపీసీ విభాగం నుండి అన్న వెంకట్ లక్ష్మి మోహన్ కుమారి 463/470 మార్కులు అలాగే గాయం శిరీష 462/470 మార్కులతో మూడు నాలుగు స్థానాలను జిల్లాలో కైవసం చేసుకోవడం జరిగింది .అలాగే దూదేకుల నవీన్ రఫీ సీఈసీ గ్రూప్ నుండి 456/500 అలాగే దూదేకుల రసూల్ బి 454/500 మార్కులు సాధించడం జరిగింది. ఈ అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థి విద్యార్థులకు కళాశాల చైర్మన్ కనుమర్ల గుండా రెడ్డి గారు ప్రిన్సిపల్ నరేష్ గుప్త మరియు అధ్యాపక మరియు అధ్యాపకతర బృందం అభినందించారు.

# సినిమా న్యూస్



## 3000 కోట్లతో ఇండియన్ బాక్సాఫీస్ వద్ద సరికొత్త చరిత్ర!



భారతీయ చలనచిత్ర పరిశ్రమ బాక్సాఫీస్ చరిత్రలో అద్భుతమైన మైలురాయి నమోదైంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ధురంధర్( రెండు భాగాలు కలిపి) ఫ్రాంచైజీ సరికొత్త రికార్డును సృష్టించింది. ప్రపంచవ్యాప్తంగా 3,000 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించిన మొట్టమొదటి భారతీయ ఫిల్మ్ ఫ్రాంచైజీగా ధురంధర్ అవతరించింది. ఈ ఘనతతో భారతీయ సినిమా స్థాయిని అంతర్జాతీయ వేదికపై మరో మెట్టు ఎక్కించడమే కాక ఇండియన్ సినిమా మార్కెట్ పరిధిని ప్రపంచ స్థాయికి విస్తరించింది. ఇప్పటి వరకు ఇండియన్ బాక్సాఫీస్ వద్ద దంగల్, బాహుబలి, పుష్ప వంటి చిత్రాలు సృష్టించిన రికార్డులే అత్యున్నతమైనవిగా భావించేవారు. కానీ ధురంధర్ ప్రభంజనం ముందు ఆ రికార్డులన్నీ కనుమరుగయ్యాయి. రాజమౌళి బాహుబలి ఫ్రాంచైజీ సాధించిన వసూళ్లను, సుకుమార్ పుష్ప ఫ్రాంచైజీ, అమీర్ ఖాన్ దంగల్ చైనాలో సృష్టించిన సంచలనాన్ని ఈ చిత్రం అధిగమించింది. ఒకే సిరీస్ నుండి వచ్చిన చిత్రాలు ఇంతటి భారీ మొత్తాన్ని రాబట్టడం భారతీయ సినీ చరిత్రలో ఇదే తొలిసారి.ధురంధర్ ఈ స్థాయి విజయాన్ని అందుకోవడానికి కేవలం స్వదేశీ మార్కెట్ మాత్రమే కాకుండా అంతర్జాతీయ మార్కెట్ కూడా ప్రధాన కారణమైంది. ఉత్తర అమెరికా, యూరప్ తో పాటు పలు దేశాలతో పాటు ఆసియా మార్కెట్లలో ఈ చిత్రం కనీవినీ ఎరుగని రీతిలో వసూళ్లను రాబట్టింది. భారతీయ యాక్షన్ సినిమాలకు గ్లోబల్ ఆడియన్స్‌లో ఉన్న క్రేజ్‌ను ఈ ఫ్రాంచైజీ విజయవంతంగా వాడుకుంది. హాలీవుడ్ యాక్షన్ సినిమాలకు ధీటుగా రూపొందిన విజువల్స్ , కథనం ప్రేక్షకులను థియేటర్లకు పరుగులు తీయించాయి. భారీ బడ్జెట్, పక్కా ప్లానింగ్, క్వాలిటీ కంటెంట్ ఉంటే భారతీయ మార్కెట్ స్థాయి 3000 కోట్లు కూడా దాటగలదని ఈ చిత్రం నిరూపించింది. ఇది రాబోయే కాలంలో మరిన్ని భారీ ప్రాజెక్టులకు స్ఫూర్తిగా నిలవనుంది. ఈ విజయంలో యువ హీరోల పాత్ర విస్మరించలేనిది. రణవీర్ సింగ్ వంటి నటుల అంకితభావం , ఆదిత్య ధర్ దర్శకత్వ ప్రతిభ తోడవ్వడంతో ఇలాంటి అద్భుతం సాధ్యమైంది. ఖాన్ త్రయం దశాబ్దాల పాటు ఏలిన బాక్సాఫీస్ రికార్డులను యువతరం తమదైన శైలిలో తిరగరాస్తోంది.



## కియారా ఆ రిస్క్ చేస్తుందా?

పాన్ ఇండియా లెవల్‌లో భారీ అంచనాల మధ్య తెరకెక్కుతున్న టాక్సిక్ సినిమా ఇప్పుడు కేవలం కంటెంట్ వల్లే కాదు, కాంట్రవర్సీ వల్ల కూడా చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా కియారా అద్వానీ చుట్టూ తిరుగుతున్న ఓ బోల్డ్ సీన్ వివాదం ఇండస్ట్రీలో పెద్ద డిబేట్‌కు దారి తీసింది. ఇప్పటివరకు గ్లామర్ పాత్రల్లో కనిపించినా, ఎప్పుడూ ఒక లిమిట్‌లోనే ఉన్న కియారా, ఈసారి కథ డిమాండ్ మేరకు ఓ సాహసోపేత సన్నివేశంలో నటించిందనే టాక్ వినిపిస్తోంది. అయితే ఫైనల్ అవుట్‌పుట్ చూసిన తర్వాత, ఆ సీన్ తన పబ్లిక్ ఇమేజ్‌పై ప్రభావం చూపుతుందేమోనని ఆమె ఆందోళన చెందుతూ, దాన్ని తొలగించాలని కోరుతున్నట్లు తెలుస్తోంది. పెళ్లి తర్వాత హీరోయిన్‌గా తీసుకునే నిర్ణయాల్లో మార్పు వస్తుందా అనే ప్రశ్న కూడా ఈ సందర్భంలో ముందుకు వచ్చింది. పెళ్లి తర్వాత పబ్లిక్ పర్సెప్షన్‌పై ఎక్కువ శ్రద్ధ పెట్టడం సహజమనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఇదే టైమ్ లో డైరెక్టర్ గీతూ మోహన్‌దాస్ తన కథకు ఆ సీన్ కీలకమని భావిస్తే, హీరోయిన్ కంఫర్ట్ కూడా అంతే ముఖ్యమని మరో వర్గం చెబుతోంది. దీంతో క్రియేటివ్ ఫ్రీడమ్, నటీనటుల వ్యక్తిగత ఇమేజ్ మధ్య ఉన్న సున్నితమైన సమతౌల్యం మళ్లీ హాట్ టాపిక్‌గా మారింది. అయితే ఈ మొత్తం వ్యవహారంలో అసలు హైలైట్ అవుతున్నది బజ్ మరియు రిస్క్. ఒకవేళ ఆ సీన్‌ను సినిమాలో ఉంచితే, రిలీజ్‌కు ముందే భారీ పబ్లిసిటీ రావడం ఖాయం. సోషల్ మీడియాలో ట్రెండింగ్, డిబేట్లు, కాంట్రవర్సీలు.. అన్నీ కలిసి సినిమాకు ఫ్రీ హైప్ తెచ్చే అవకాశం ఉంది. కానీ అదే సమయంలో నెగిటివ్ ట్రోలింగ్, విమర్శలు, ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్ నుంచి వచ్చే రియాక్షన్ కూడా పెద్ద రిస్క్‌గా మారొచ్చు. ఈ హైప్ సినిమాకి ప్లస్ అవుతుందా? లేక అసలు కథను మింగేస్తుందా? అనే ప్రశ్న ఇప్పుడు ఇండస్ట్రీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇంకా యష్ లాంటి పాన్ ఇండియా స్టార్ ఈ ప్రాజెక్ట్‌లో ఉండటం వల్ల ఈ వివాదం ప్రభావం మరింత పెరిగే అవకాశం ఉంది. దీనిపై ఫ్యాన్స్ ఎలా రియాక్ట్ అవుతారు? సినిమా మీద అంచనాలు పెరుగుతాయా? లేక ఈ కాంట్రవర్సీ నెగటివ్‌గా మారుతుందా? అన్నది ఆసక్తికరంగా మారింది. మరోవైపు, హీరోయిన్స్‌పై ఇప్పటికీ ఇమేజ్ ప్రెజర్ ఉందా? బోల్డ్ సీన్స్ విషయంలో డబుల్ స్టాండర్డ్స్ ఉన్నాయా? అనే ఫెమినిస్టు చర్చలు కూడా తెరపైకి వస్తున్నాయి. మొత్తానికి, ఈ ఒక సీన్ చుట్టూ తిరుగుతున్న చర్చ ఇప్పుడు కేవలం ఓ సినిమా విషయాన్ని దాటి, ఇండస్ట్రీలోని పెద్ద ప్రశ్నలను లేవనెత్తుతోంది. చివరికి డైరెక్టర్, హీరోయిన్ కలిసి ఏ నిర్ణయం తీసుకుంటారు? బజ్ కోసం రిస్క్ తీసుకుంటారా? లేక సేఫ్ గేమ్ ఆడతారా? అన్నది చూడాలి.

## చిరంజీవి-మోహన్ బాబు.. టైటిల్స్ విషయంలో అంత జరిగిందా?



టాలీవుడ్ సీనియర్ నటులు చిరంజీవి, మోహన్ బాబు మధ్య ఉన్న అనుబంధం ఎప్పుడూ చర్చనీయాంశమే. స్నేహితులుగా కనిపించినా, పోటీ, అభిప్రాయ భేదాలు వచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి. అయితే వీరిద్దరి మధ్య జరిగిన కొన్ని సంఘటనలు ఇప్పటికీ ఇండస్ట్రీలో ఆసక్తికరంగా చెప్పుకుంటుంటారు. ఇటీవల సీనియర్ రచయిత, దర్శకుడు కానగల జయకుమార్ ఒక ఇంటర్వ్యూలో పాత జ్ఞాపకాన్ని పంచుకున్నారు. ముఖ్యంగా 1981లో విడుదలైన కిరాయి రౌడీలు సినిమా సమయంలో జరిగిన ఓ ఘటనను వివరించారు.

ఈ చిత్రానికి క్రాంతి కుమార్ నిర్మాతగా వ్యవహరించగా, ఇందులో చిరంజీవి, మోహన్ బాబు, రాధిక ప్రధాన పాత్రలు పోషించారు. సినిమా చివరి పనులు జరుగుతున్న సమయంలో ఒక ఆసక్తికరమైన విషయం వెలుగులోకి వచ్చిందని జయకుమార్ తెలిపారు. ఒక రోజు నిర్మాత క్రాంతి కుమార్ ఆఫీస్ కు వెళ్లినప్పుడు, 'ఏంటి ఎన్ని సార్లు కాల్ చేశారు?' అని అన్నారని, అది ఎవరి గురించి అని అడిగితే మోహన్ బాబు గురించి అని చెప్పారట. అసలు విషయం ఏమిటో తెలుసుకోవాలని జయకుమార్ ను మోహన్ బాబు ఇంటికి వెళ్లమని సూచించారట. దీంతో జయకుమార్ మోహన్ బాబు ఇంటికి వెళ్లగా.. ఆయన నేరుగా టైటిల్స్ గురించి మాట్లాడారట. 'చిరంజీవి కంటే నేను సీనియర్.. కాబట్టి నా పేరు ముందుగా వేయాలి' అని మోహన్ బాబు చెప్పారని వెల్లడించారు. దీనిపై జయకుమార్ నిర్మాతతో మాట్లాడతానని చెప్పగా.. 'నువ్వే టైటిల్స్ రాస్తున్నావు కాబట్టి.. నా పేరు ముందే రాయాలి' అని మోహన్ బాబు స్పష్టం చేశారని తెలిపారు. ఈ విషయాన్ని తిరిగి నిర్మాత క్రాంతి కుమార్ కు చెప్పగా.. అప్పుడు ఆయన కొంచెం అసహనం వ్యక్తం చేశారట. 'మనమే డబ్బులు పెట్టి సినిమా తీస్తుంటే.. వాళ్ళు చెప్పినట్టు టైటిల్స్ మార్చాలా?' అని ప్రశ్నించారట. అయితే ఈ విషయంలో ఎవరినీ నొప్పించకుండా ఎలా పరిష్కరించాలనే దానిపై క్రాంతి కుమార్ చాలా ఆలోచించారని జయకుమార్ తెలిపారు.

చివరికి ఒక నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. టైటిల్స్ లో ముందుగా మోహన్ బాబు పేరు వేయగా.. చివర్లో చిరంజీవి పేరును ప్రత్యేకంగా హైలైట్ చేసేలా ప్రదర్శించారట. ఈ విధంగా ఇద్దరు నటుల గౌరవాన్ని కాపాడేలా టైటిల్స్ డిజైన్ చేసినట్లు వివరించారు. ఆ సంఘటన చూస్తే.. ఆ కాలంలో కూడా స్టార్ హీరోల మధ్య టైటిల్స్ వంటి విషయాలు ఎంత ప్రాధాన్యం కలిగి ఉన్నాయో అర్థమవుతుంది. అదే సమయంలో నిర్మాతలు, టెక్నీషియన్లు ఇలాంటి పరిస్థితులు ఎల హ్యాండిల్ చేసేవారో కూడా తెలుస్తుంది. మొత్తంగా చూస్తే.. చిరంజీవి, మోహన్ బాబు మధ్య ఉన్న అనుబంధం కేవలం స్నేహంతో మాత్రమే కాకుండా.. పోటీ, ప్రొఫెషనల్ ఎక్స్పీరియన్స్, అప్పుడప్పుడు వచ్చిన విభేదాలతో కూడుకుని ఉందని మరోసారి అర్థమవుతోంది.

## ఆ టైటిల్ పెడితే 112 కోట్లు కట్టమన్నారట



హ్యాట్రిక్ వంద కోట్ల సినిమాలతో సెన్సేషన్ క్రియేట్ చేసిన తమిళ యువ కథానాయకుడు ప్రదీప్ రంగనాథన్ నుంచి ఇటీవలే వచ్చిన లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ అంచనాలను అందుకోలేకపోయిన సంగతి తెలిసిందే. ప్రదీప్‌కు ఉన్న క్రేజ్ వల్ల ఈ చిత్రానికి ఒక మోస్తరుగా ఓపెనింగ్స్ వచ్చాయి కానీ.. వీకెండ్ తర్వాత సినిమా నిలబడలేకపోయింది. ప్రస్తుతం తమిళంలో వసూళ్లు ఒక మాదిరిగా ఉండగా.. తెలుగులో మాత్రం సినిమా పరిస్థితి ఆశాజనకంగా లేదు. ఐతే తమిళంలో సినిమాను పుష్ చేసేందుకు దర్శకుడు విఘ్నేష్ శివన్ గట్టి ప్రయత్నమే చేస్తున్నాడు. ప్రమోషన్లలో భాగంగా ఇంటర్వ్యూలు ఇస్తున్నాడు. ఒక ఇంటర్వ్యూలో అతను సినిమాకు సంబంధించి షాకింగ్ విషయాలు కొన్ని వెల్లడించాడు. ఈ సినిమాను షార్ట్‌గా ఎల్ఐకే అని టైటిల్ పెట్టాడు విఘ్నేష్. ఐతే ముందు ఈ చిత్రానికి ఎల్ఐసీ అని పేరు పెడదామని అనుకున్నాడట. కానీ ఎల్ఐసీ సంస్థను ఇందుకోసం సంప్రదిస్తే.. రూ.112 కోట్లు కట్టమని అడిగిందట. అన్నిడబ్బులు ఉంటే ఒక భారీ సినిమానే తీసుకోవచ్చనే ఉద్దేశంతో వెనక్కి తగ్గి.. కంపెనీ స్పెలింగ్ మార్చుకుని ఎల్ఐకే అనే టైటిల్ పెట్టుకున్నట్లు విఘ్నేష్ శివన్ వెల్లడించాడు. ఇక లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ చిత్రాన్ని ముందు కమల్ హాసన్ సంస్థ రాజ్ కమల్ ఇంటర్నేషనల్‌లో చేయాల్సిందని.. బడ్జెట్ కూడా రూ.210 కోట్లతో ప్లాన్ చేశామని.. కానీ ఆ సంస్థ వెనక్కి తగ్గడంతో వేరే ప్రొడక్షన్ హౌస్ ముందుకు వచ్చిందని.. చివరికి ఆ సంస్థ కూడా వెనక్కి వెళ్లిపోవడంతో బడ్జెట్‌ను తగ్గించుకోవాల్సి వచ్చిందని విఘ్నేష్ వెల్లడించాడు. చివరిగా లలిత్ కుమార్ ఈ చిత్రాన్ని నిర్మించడానికి ముందుకు వచ్చాడని.. మధ్యలో అతను కూడా ఫైనాన్స్ తేవడంలో ఇబ్బందులు ఎదుర్కోవడంతో తన భార్య నయనతార రంగంలోకి దిగిందని.. అంతిమంగా సినిమా బడ్జెట్ రూ.100 కోట్ల లోపుకే తగ్గించామని విఘ్నేష్ వెల్లడించాడు. మూకుత్తి అమ్మన్-2 సినిమాకుగాను తనకు వచ్చినఅడ్వాన్సును నయన్ ఈ సినిమా ప్రొడక్షన్ కోసం ఇచ్చిందనిరాజీ లేకుండాసినిమాను పూర్తిచేయమని చెప్పడంతో అనుకున్నట్లుగా సినిమా తీయగలిగామని విఘ్నేష్ తెలిపాడు.

Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma